తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ
శుక్రవారం 25 అక్టోబర్ 2024
పేజీలు : 20

## ఘట్ కేసర్ నుంచి యాదాద్రి వరకు ఎంఎంటీఎస్ పొడిగిస్తున్నాం



- 90 శాతం రైల్వే లైన్ల విద్యుదీకరణ పూర్తయిందన్న కేంద్రమంత్రి
- వరంగల్‌లో రైల్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడి



# రైతులకు శుభవార్త

- నేరుగా ఖాతాల్లోకే బోనస్ డబ్బులు..!
- వడ్ల కొనుగోలు, వడ్లకు సంబంధించి రూ.500 బోనస్ పై మంత్రి వర్గ ఉపసంఘం సీఎం రేవంత్ రెడ్డి నివేదిక
- నివేదికలో ధాన్యం కొనుగోళ్లపై బ్యాంకు గ్యారంటీతో పాటు మిల్లింగ్ చార్జీలు పెంచడం వంటి అంశాలు
- మధ్యాహ్న భోజన పథకం, హాస్టల్స్, ఐసీడీఎస్ పథకాల కింద పంపిణీ చేయడానికి సంబంధించిన సన్న బియ్యంపై చర్చ

హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రైతులకు పలు హామీలు ఇచ్చింది. ఇందులో రూ.2 లక్షల వరకు రుణ మాఫీ, రైతు భరోసా, వడ్లకు రూ.500 బోనస్ ఉన్నాయి. ఇందులో రుణ మాఫీ అందరికీ చేయలేదు. ఇక రైతు భరోసా ఇప్పటికీ ఇవ్వలేదు. తాజాగా వడ్ల కొనుగోలు, వడ్లకు సంబంధించి రూ.500 బోనస్ పై మంత్రి వర్గ ఉపసంఘం సీఎం రేవంత్ రెడ్డి నివేదిక ఇవ్వనుంది. నివేదిక సిద్ధమైనట్లు భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. 26వ తేదీన జరగబోయే మంత్రివర్గ సమావేశంలో ఈ నివేదికపై చర్చించనున్నట్లు తెలిసింది. ధాన్యం కొనుగోళ్లపై బ్యాంకు గ్యారంటీతో పాటు మిల్లింగ్ చార్జీలు పెంచడం వంటి అంశాలు నివేదికలో ఉన్నట్లు ఉత్తమ్ చెప్పారు. మధ్యాహ్న - మిగతా 2లో

# మూసీ ప్రాజెక్టు ఓ పెద్ద స్కామ్

- మూసీని కాంగ్రెస్ నేతలు ఏటీఎంలా మార్చుకున్నారు
- కాంగ్రెస్ ప్రభుత్వంపై బండి సంజయ్ హాట్ కామెంట్స్
- పేదల ఇండ్ల కూల్చివేయడాన్ని భారతీయ జనతా పార్టీ పక్షాన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం
- మూసీ ప్రాజెక్టు పేరిట కాంగ్రెస్ అవినీతికి పాల్పడుతోంది
- వడ్డీల రూపంలో రూ. 10 నెలల్లోనే రూ. 60 వేల కోట్లు కట్టారు

హైదరాబాద్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. మూసీ ప్రాజెక్టు ఓ పెద్ద స్కామ్ అని ఆరోపించారు. మూసీని కాంగ్రెస్ నేతలు ఏటీఎంలా మార్చుకున్నారని విమర్శించారు. గురువారం నాడు మీడియాతో మాట్లాడిన బండి సంజయ్.. కాంగ్రెస్ సర్కార్‌పై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో దోపిడీ జరిగితే.. ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో మూసీ పేరుతో దోచుకోవాలని చూస్తున్నారంటూ ఫైర్ అయ్యారు. ఉద్యోగులకు సరిగ్గా జీతాలు ఇవ్వలేకపోతున్నారు కానీ.. మూసీ కోసం రూ. 1.50 లక్షల కోట్లు ఎక్కడి నుంచి తీసుకువస్తారని నిలదీశారు. మూసీ కోసం అంత అప్పు చేయడం ఎందుకు? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర - మిగతా 2లో



# దీపావళిలోపే టపాసులు పేలుతుంది

- గత ప్రభుత్వంలో ధరణి, ఇతర నాలుగైదు కుంభకోణాలు చేశారు
- రెండు రోజుల్లో ఏం జరుగుతుందో మీరే చూస్తారు..
- బావ, బావ మరుదులిద్దరు పబ్లిసిటీతో పబ్బం గడుపుతున్నారు
- ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, ధరణి వంటి సుమారు 8 నుంచి 10 ప్రధాన అంశాల్లో చర్యలు ఉంటాయి
- అన్ని సాక్ష్యాధారాలతో ఫైళ్లు కూడా సిద్ధం చేశాం : మంత్రి పొంగులేటి



# దీపావళిలోపే టపాసులు పేలుతుంది

**హైదరాబాద్:** మాజీ మంత్రులు, వారి తొత్తులు మూసి వెంట కబ్జాలు చేశారని, అవి ఖాళీ చేపిస్తుంటే పెయిడ్ ఆర్టిస్టులను పెట్టుకుని వారు, వీరు ఏడ్చినట్టు యాక్టింగ్ చేస్తున్నారని, బావ, బావ మరుదులిద్దరు పబ్లిసిటీతో పబ్బం గడుపుతున్నారని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. ఈ సందర్భంగా గురువారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. పబ్బం గడుపుకోవడానికి మూసి పేరిట రాజకీయం చేస్తున్నారని, తప్పు చేస్తే ఉపేక్షించమని, తప్పు చేయకుండా అరెస్ట్ చేయడం తమ ప్రభుత్వ ఉద్దేశం కాదని అన్నారు. గత ప్రభుత్వంలో చట్టాలు ఉల్లంఘించి చేసిన పనుల రికార్డులు సిద్ధం చేశామని, తప్పులు చేసి ఇంకా గుసా ఇస్తున్నారని మండిపడ్డారు. వాస్తవాలు ప్రజలకు చెప్పాలన్నదే తమ ఉద్దేశ్యమని, రెండు రోజుల్లో ఏం జరుగుతుందో మీరే చూస్తారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు. కాగా దీపావళికి ముందే రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజకీయ బాంబు పేల్చారు. దక్షిణకొరియా రాజధాని సియోల్‌లో హాన్ నది పునరుజ్జీవనంపై అధ్యయనానికి వెళ్లిన పొంగులేటి అక్కడ ఓ తెలుగు చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒకట్రెండు రోజుల్లో పొలిటికల్ బాంబులు పేలబోతున్నాయని.. ప్రధాన నేతలకు పెద్ద షాక్ ఇవ్వబోతున్నట్లు చెప్పారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, ధరణి వంటి సుమారు 8 నుంచి 10 ప్రధాన అంశాల్లో చర్యలు ఉంటాయన్నారు. ఇందుకు సంబంధించి అన్ని సాక్ష్యాధారాలతో ఫైళ్లు కూడా సిద్ధం చేశామని తెలిపారు. సియోల్ నుంచి హైదరాబాద్ చేరేలోపే ఈ చర్యలు ప్రారంభమవుతాయన్నారు. ఇది కక్ష్యసాధింపు కాదని.. పూర్తి



ఆధారాలతో సర్కారు చర్యలు తీసుకోబోతోందని స్పష్టం చేశారు. తప్పు చేసింది ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి విచారణ దాదాపు పూర్తయిందని, మొత్తానికి ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, ధరణి అంశాలు ట్రాక్‌లో ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడ్డాక ఎలాంటి చర్యలు లేవని ప్రజలు భావించవద్దని, వారు కోరుకునే విధంగా పూర్తి ఆధారాలతో ముందుకు రాబోతున్నామని వెల్లడించారు.

గత ప్రభుత్వంలో ధరణి అనే భూతాన్ని తెచ్చి రైతులను ఇబ్బంది పెట్టారని, విదేశీ కంపెనీలకు కోట్ల భూములను తాకట్టు పెట్టారని, ధరణి పేరుతో ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టారని ఆరోపించారు. కాంగ్రెస్ వచ్చాక ధరణిని బంగాళా ఖాతంలో వేస్తాం అని చెప్పామని... చెప్పినట్లుగానే దరణిని మారుస్తున్నామని అన్నారు. విదేశీ కంపెనీ కబంధహస్తాల నుంచి కేంద్రంలోని ఎన్ఐసికి అప్పగిస్తున్నామన్నారు. 2024 కొత్త ఆర్ఓఆర్ చట్టాన్ని తీసుకు వస్తున్నామని, 15 దేశాల్లోని మంచి రెవెన్యూ అంశాలను తీసుకుని డ్రాఫ్ట్ తయారు చేశామని చెప్పారు. ఇప్పటికే డ్రాఫ్ట్ కు తుది మెరుగులు దిద్దామన్నారు. డిసెంబర్ నుంచి కొత్త ఆర్ఓఆర్ చట్టాన్ని అమలులోకి తెస్తామన్నారు. ధరణిలోని 36 మ్యాడుల్స్ తొలగించి సింగిల్ డిజిట్‌లో మ్యాడుల్ తెస్తున్నామని, పార్ట్ బి లోని 13 లక్షల ఎకరాల సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం పెద్దలు తమ తొత్తులకు ఇచ్చిన ప్రభుత్వ భూములను వెలికి తీస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. సియోల్ నగరంలో హాన్ నది సందర్శన : దక్షిణ కొరియాలో గత నాలుగు రోజులుగా తెలంగాణ రాష్ట్ర మంత్రులు పర్యటిస్తున్నారు. అధికారులు ఆ దేశ రాజధాని సియోల్‌లో ముఖ్యమైన హాన్ నది పునరుజ్జీవన ప్రాజెక్ట్?ను ఇటీవల సందర్శించారు. అక్కడ కాలుష్యంలో ఉన్న హాన్ నదిని దక్షిణ కొరియా శుభ్రపరచి మంచి నీటి సరస్సుగా పునరుద్ధించింది. ప్రక్షాళన తర్వాత హాన్ నది ఇప్పుడు సియోల్ నగరానికి ఒక ముఖ్యమైన పర్యాటక కేంద్రంగా, జల వనరుగా ఏర్పడింది. ఈ క్రమంలో హాన్ నదిని గమనించిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దశల వారీగా మూసీ ప్రక్షాళన చేసి తీరతామని, పరీవాహకంలో నివసించే ప్రతి పేదవాడికీ న్యాయం చేస్తామని తెలిపారు.

# రైతులకు శుభవార్త

-మొదటిపేజీ తరువాయి

భోజన పథకం, హాస్టల్స్, ఐసీడీఎస్ పథకాల కింద పంపిణీ చేయడానికి సంబంధించిన సన్న బియ్యంపై చర్చించినట్లు వివరించారు. మిల్లర్లతో పలు దఫాలుగా సమావేశమై నివేదిక తయారు చేసినట్లు పేర్కొన్నారు.

రూ.500 బోనస్ డబ్బులు నేరుగా రైతుల ఖాతాల్లోనే జమ చేయాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఇందుకు సంబంధించి ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌కు ఈ కుబేర్ ప్లాట్‌ఫామ్ ద్వారా బోనస్ డబ్బులు జమ చేయనున్నారు. కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని హామీ ఇవ్వగా.. ప్రస్తుతం సన్న వడ్లకు మాత్రమే రూ.500 ఇవ్వనున్నట్లు పేర్కొంది. బీజేపీ, బీఆర్ఎస్ మాత్రం అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాయి. అంతే కాదు రైతు రుణ మాఫీ పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. రుణ మాఫీ కాలేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గుర్తు చేశాయి. రుణ మాఫీపై సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం ప్రకటన చేయాలని.. ఎప్పటిలోగా రుణ మాఫీ చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశాయి. వర్షాకాలం సీజన్ ముగుస్తున్నా రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో ఎప్పుడు జమ చేస్తారో చెప్పాలన్నారు. హామీలు ఇవ్వడమే కాదు అమలు కూడా చేయాలని చురకలు అంటిస్తున్నాయి.



## మూసీ ప్రాజెక్టు ఓ పెద్ద స్కామ్

-మొదటిపేజీ తరువాయి

మంత్రి ప్రశ్నించారు. మూసీ నది సుందరీకరణ కోసం లక్షన్నర కోట్లు అప్పు చేస్తే ఆ భారం ఎవరిపై పడుతుందని కాంగ్రెస్ సర్కార్‌ను బండి సంజయ్ నిలదీశారు. ఇప్పటికే రాష్ట్ర పరిస్థితి దారుణంగా ఉందన్నారు. వడ్డీల రూపంలో రూ. 10 నెలల్లోనే రూ. 60 వేల కోట్లు కట్టారని ఆందోళన వ్యక్తం చేశారు. హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ చేతులెత్తేసిందని విమర్శించారు. మూసీ ప్రక్షాళనకు బీజేపీ వ్యతిరేకం కాదని చెబుతూనే.. కాంగ్రెస్ దోపిడీకి, పేదల ఇళ్ల కూల్చివేతలకు తాము వ్యతిరేకం అని బండి సంజయ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ తీరుకు నిరసనగా శుక్రవారం నాడు ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా నిర్వహిస్తామని ప్రకటించారు కేంద్ర మంత్రి.

మూసీ పరివాహక ప్రాంతాల్లో ఇళ్లను కూల్చివేయడాన్ని నిరసిస్తూ బీజేపీ నాయకత్వంలో శుక్రవారం నాడు మహాధర్నా చేపట్టనున్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడి నాయకత్వంలో ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా నిర్వహించనున్నారు. ఈ ధర్నాలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు పాల్గొననున్నట్లు సమాచారం. మూసీ సుందరీకరణ పేరుతో ప్రజల ఇళ్లను కూల్చొద్దని డిమాండ్ చేస్తోంది బీజేపీ. అదే సమయంలో మూసీ ప్రాజెక్టు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం భారీ దోపిడీకి పాల్పడుతోందని ఆరోపిస్తున్నారు ఆ పార్టీ నేతలు.

మూసీ సుందరీకరణ పేరుతో పాలకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం నిధులు ఖర్చు చేస్తున్నారే తప్ప మూసీ పరిస్థితి ఏ మాత్రం మారలేదని విమర్శించారు.

## స్వయంభూ తిమ్మప్ప దేవాలయం సందర్శించిన ట్రైనీ కలెక్టర్లు



**గద్వాల అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**
ఆదిశేలాక్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని ట్రైని కలెక్టర్లు గురువారం సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వీరికి ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు చేయించారు.అనంతరం పట్వారి అరవిందరావు వారికి దేవాలయ విశిష్టత గురించి వివరించారు. అనంతరం వారికి స్వామి వారి శేష వస్త్రం చిత్రపటాన్ని బహుకరించారు.

## జల్ శక్తి అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**జల్ శక్తి అభియాన్ టెక్నికల్ అధికారి బి.జె. మధుసూదన్**



**గద్వాల అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**
జల్ శక్తి అభినయ్ కార్యక్రమాన్ని అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని జల శక్తి అభియాన్ టెక్నికల్ అధికారి బి.జె.మధుసూదన్ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జల్ శక్తి అభినయ్ క్యాచ్ ది రేయిన్-2024 నారీ శక్తి సే జలశక్తి అనే ప్రతిపత్తితో నిర్వహించిన సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగా రావుతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,జల్ శక్తి అభినయ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు.మార్చి నుండి నవంబర్,24 వరకు నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో మహిళలను భాగస్వాములు చేయాలని ఆయన సూచించారు.జిల్లాలో జల శక్తి అభియాన్ క్రింద జిల్లాలో చేపట్టిన పనులను మూడు రోజుల పాటు అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామని అన్నారు.జిల్లాలో ఇప్పటి వరకు చేపట్టిన పనులపై ఇరిగేషన్,గ్రౌండ్ వాటర్,వ్యవసాయ శాఖ,మిషన్ భగీరథ,జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ,అటవీశాఖ అధికారులు పీపీటీ ద్వారా ప్రజెంటేషన్ ఇవ్వడం జరిగినది.పి పి టి ప్రజెంటేషన్ ద్వారా అధికారులు చూపించిన అభివృద్ధి పనులను సమీక్షించి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి అక్బర్ బాషా, డిపిఓ శ్యాంసుందర్,మిషన్ భగీరథ ఇంట్రా శ్రీధర్ రెడ్డి,ఇరిగేషన్ ఈ.ఈ.రహీముద్దీన్,గ్రౌండ్ వాటర్ ఆఫీసర్ మోహన్,జెడ్పి సీఈఓ కాంతమ్మ,ఈ.ఈ పి.ఆర్ దామోదర్ రావు,మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ మహిళా సమాఖ్య సమావేశాన్ని జయప్రదం చేయాలి

**-జిల్లా అధ్యక్షురాలు వేంకటమ్మ**

**నాగర్ కర్నూల్ (టౌన్) ప్రజా జ్యోతి-అక్టోబర్ 24:**
ఈ నెల 26న నిర్వహించే భారత జాతీయ మహిళా సమాఖ్య,ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే.వెంకటమ్మ, ఆర్.ఇందిరమ్మలు తెలిపారు.గురువారం జిల్లా కేంద్రంలోని లక్ష్మణాచారి భవన్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న ఎన్డీఏ (బిజెపి) ప్రభుత్వం మహిళలపై చిన్నచూపు చూస్తుందని మహిళలు కట్టెల పొయ్యి మీద వండితే కళ్ళలో నీరు కారుతోందని మహిళలకు ఉచిత సిలిండర్ల సరఫరా ఎంతవరకు జరగలేదని మహిళలపై హత్యాచారాలు, హత్యలు,గ్యాంగ్ రేపులు, యాసిడ్ దాడులు,నిత్యం జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం చూసి



చూడనట్లు వ్యవహరిస్తుందే తప్ప చట్టాలను చేయడంలో కేంద్రం పూర్తిగా విఫలమైందని అన్నారు.మహిళలు,విద్యార్థులు ఇంటి నుండి బయటికి వెళ్లాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఉందని కేంద్ర ప్రభుత్వం తక్షణమే మహిళలపై దాడులను అరికట్టాలని, మహిళకు రక్షణ కల్పించాలని, మహిళలకు ఉద్యోగ రిజర్వేషన్లను పెంచాలని, మహిళలకు ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.

## చట్ట వ్యతిరేక కార్య కార్యక్రమాల్లో పాల్గొన్న వారికి కఠిన శిక్షలు

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి రజని**

**వనపర్తి టౌన్, అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):**
పౌరులు సమాజంలో చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి. రజని అన్నారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో వాగ్దేవి జూనియర్ కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మైనర్ పిల్లలు వాహనాలను నడపరాదని సూచించారు. మైనర్లకు బాల్యవివాహాలు చేయరాదని వివరించారు. పిల్లల చేత పనులు చేయించరాదని వివరించారు. చట్టాన్ని అతిక్రమిస్తే సమాజంలో పలు అనర్థాలు చోటు చేసుకుంటాయని మెరుగైన సమాజ నిర్మాణంలో విద్యార్థులు యువత పాత్ర ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు చట్టాలపై అవగాహన పెంచుకొని సన్మార్గంలో పయనించాలని వివరించారు. లోక్ అదాలత్ లో ఉచిత న్యాయ సేవలు ఉన్నాయని అర్హులు అయిన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదే విధంగా న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు సఖి



లీగల్ కౌన్సిల్ దేగల కృష్ణయ్య మాట్లాడుతూ.. మహిళా చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్గొనబోమని ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా 14 సంవత్సరాల లోపు పిల్లలు పని చేయరాదని, పిల్లలను పనిలోకి పెట్టుకున్న వారిపై కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు. ఈ సదస్సులో సఖి కేంద్రం ని కార్యనిర్వాహకురాలు ఎం కవిత న్యాయవాదులు నరేందర్ బాబు భరణి, కళాశాల ప్రధానాచార్యులు విజయ్ కుమార్, కళాశాల నిర్వాహకురాలు స్వప్న, అధ్యాపకులు భాను, అశోక్ సాగర్, శివరాజ్, శేఖర్ గౌడ్, రమేష్ నాయక్, రాములు, శివ, కృష్ణయ్య మరియు లోకదాలత్ సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

**గద్వాల అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**
వచ్చిన ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. గురువారం గద్వాల్ మున్సిపల్ పరిధి,ఎర్రవల్లి లో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో మొబైల్ యాప్ ద్వారా నిర్వహిస్తున్న విధానాన్ని అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల ప్రకారం ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను సక్రమంగా పరిశీలించి ప్రతి దరఖాస్తు వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని అధికారులకు ఆదేశించారు.క్షేత్రసందర్శనలో భాగంగా మొబైల్ యాప్ను ఉపయోగించి ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తు వివరాలను తెలుసుకున్నారు.లేఅవుట్ ప్లాట్స్ (ప్రాంతాన్ని,ప్లాట్ గుర్తింపు కోసం ఏర్పాటు చేసిన రాళ్లను ఆయన పరిశీలించారు.లేఅవుట్ పేర్లు, యజమాని వివరాలు,చదరపు గజాల పరిమాణం,రోడ్డు ప్రభావిత ప్రాంతం వంటి అంశాలను పూర్తి స్థాయిలో నమోదు చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్లాట్ ఫోటోలను,లాటిట్యూడ్-లంగిట్యూడ్ నాలుగు వైపులు,డాక్యుమెంట్ల అప్లోడ్ విషయంలో ముఖ్యంగా లేఅవుట్ సంబంధిత పత్రాలపై పూర్తి జాగ్రత్త వహించాలని సూచించారు.ప్రభుత్వ భూములను గుర్తిస్తూ,భూములు నీటి వనరుల బఫర్ జోన్,నాలా,చెరువులు,కోర్టు కేసులు ఇలాంటి విషయాలను పరిశీలించుకునలని సంబంధిత అధికారులకు సూచించారు. దరఖాస్తుదారులను సంప్రదించి సమయానుసారం అన్ని దరఖాస్తులను పరిష్కరించాలని అన్నారు.ప్రతిరోజూ వచ్చిన దరఖాస్తులను పూర్తి చేసి మొబైల్ యాప్లో నమోదు చేయడం జరగాలని అన్నారు.ముఖ్యంగా మున్సిపల్,గ్రామ స్థాయిలో నీటి పారుదల శాఖ పెండింగ్ ఎల్.ఆర్.ఎస్ దరకాస్తులను త్వరగా పూర్తిచేయాలని నీటి పారుదల ఈ.ఈ కు



ఆదేశించారు. గ్రామపంచాయతీ,మున్సిపల్, రెవెన్యూ,నీటి పారుదల శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పెండింగ్ దరకాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం ఎర్రవల్లి మండలంలోని ఎర్రవల్లి,తిమ్మాపూర్ గ్రామాల్లో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా అన్ని డాక్యుమెంట్లు, లేఅవుట్ మ్యాప్లను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,డిపిఓ, పంచాయతీ కార్యదర్శి లకు పెండింగ్ దరఖాస్తులను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా అప్రోచ్ రోడ్లు, రహదారికి ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని అన్నారు.సమీపంలోని నీటి వనరులను పర్యవేక్షించాలని నీటి పారుదల శాఖ అధికారులకు ఆదేశించారు.ఆన్లైన్లో ఎటువంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని,సంబంధిత దరఖాస్తుదారులను కాల్ చేసి, పెండింగ్ దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దశరథ్,డిపిఓ శ్యాంసుందర్,ఇరిగేషన్ ఈ.ఈ శ్రీనివాస రావు,టౌన్ ప్లానింగ్ అధికారి కుర్మన్న,ఆర్.ఐ లు ,ఎ.ఈ లు,పంచాయత్ సెక్రటరీ,మున్సిపల్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**-ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి**
**-టియుడబ్ల్యూ జేఐజేయు జిల్లా మహాసభలకు ఎమ్మెల్యేను ఆహ్వానించిన జర్నలిస్టులు**

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):

జర్నలిస్టుల సంక్షేమం కి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటున్న జర్నలిస్టుల సంక్షేమానికి అవసరమైన అన్ని చర్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందన్నారు .తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టి యు డబ్ల్యూ జే ) (ఐ జే యు) నారాయణపేట జిల్లా మహాసభలకు రావాలని కోరుతూ మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని జర్నలిస్టు ఆహ్వానించారు. గురువారం రోజు మక్తల్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఆయనను తెలుసుకొని ఆహ్వాన పత్రాలు అందజేశారు. ఈనెల 27న నారాయణపేటలో టి యు డబ్ల్యూ మహాసభలు జరగనున్నాయని ఈ సభలకు రావలసిందిగా ఆహ్వానించగా ఎమ్మెల్యే తప్పకుండా సమావేశానికి వస్తానని చెప్పడంతో పాటు జిల్లాకు చెందిన మంత్రి ఎమ్మెల్యేలను కూడా తీసుకువస్తారని జర్నలిస్టులకు హామీ ఇచ్చారు .జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో తనవంతు చర్చించి జర్నలిస్టులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే వాకిలి శ్రీహరి ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. మహాసభలను ఘనంగా జరుపుకొని జర్నలిస్టుల ఐక్యతను చాటాలని సందర్భంగా ఆయన సూచించారు.



జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుముఖంగా ఉన్నారని ఇటీవలే హైదరాబాద్ జర్నలిస్టులకు సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఇళ్ల స్థలాల పట్టాలు అందజేయడం జరిగిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన ప్రతి జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్ల స్థలాలు అక్రిడేషన్ హెల్త్ కార్డులు ఇవ్వడానికి సంసిద్ధంగా ఉందని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటున్న జర్నలిస్టులకు ఎల్లవేళలా అండగా ఉంటామని ఎమ్మెల్యే అన్నారు .ఎమ్మెల్యేను కలిసి మహాసభలకు ఆహ్వానించిన వారిలో టియూడబ్లూజే జిల్లా కన్వీనర్ నారాయణరెడ్డి ,జిల్లా నాయకులు బి. శ్రీనివాసులు, వాకిటి అంజయ్య, రఘు గణప, నక్క శ్రీనివాస్, సురేష్ ,శివశంకర్,రాము,రవి కుమార్, శ్రీనివాస్ రావు ,సురేష్ గౌడ్ ,కార్తీక్, హరికృష్ణ,తిరుపతి ఆంజనేయులు,రామకోటి, గోపాల్ ,రాఘవేందర్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం మనిషి ప్రాథమిక హక్కు.

**- అత్యవసర వైద్య సేవలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కీలకం**
**- నిరుపేదలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించడానికి కృషి**
**- దౌల్తాబాద్ లో రూ156 లక్షలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కొండా సురేఖ**
**- దౌల్తాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా మార్పుకు ప్రతి పాదనలు సిద్ధం చేయాలి : మంత్రి దామోదర్ రాజనర్సింహ.**



సంగారెడ్డి,అక్టోబర్ 24(ప్రజా జ్యోతి న్యూస్):

రాష్ట్రంలో నిరుపేద ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తున్నదని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దౌల్తాబాద్ గ్రామంలో రూ:156 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామాత్యులు రాజనర్సింహ, మెదక్ ఇంఛార్జ్ మంత్రి, అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, టిజి ఐసిసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. నర్సాపూర్, దౌల్తాబాద్ ప్రాంతంలో నర్సాపూర్- సంగారెడ్డి రోడ్డు పై తరచూ ప్రమాదాలు జరగడం వల్ల ప్రజలకు అత్యవసర వైద్యం అందించడంలో ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి దామోదర్ అన్నారు. నర్సాపూర్ - సంగారెడ్డి రోడ్ లో గతంలో అనేక ప్రమాదాలు జరగగా, అటువంటి సంఘటనలకు సత్వర వైద్యం అందించ డానికి ఈ ఆరోగ్య కేంద్రం ఎంతో ఉపయోగ పడుతుందని మంత్రి దామోదర్ అన్నారు. దౌల్తాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయడానికి సంబంధించిన ప్రతి పాదనలు సిద్ధం చేయాలని, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ , వైద్యాధికారులను ఆదేశించారు. అన్ని వర్గాల ప్రజల కు సమానంగా వైద్య ఆరోగ్య సేవలు అందించడానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించా మని, పేదవారికి ఉచిత వైద్యం అందించడంలో ఏలోటు రాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి కొండా సురేఖ తెలిపారు. “ఆరోగ్యం మనిషి ప్రాథమిక హక్కు” అంటూ, ప్రజలకు సమగ్ర ఆరోగ్య సంరక్షణను అందించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఆరోగ్యం మాత్రమే కాదు, ఆరోగ్య విద్య, పర్యావరణం, సామాజిక ఆరోగ్యం వంటి అంశాలకు తెలంగాణ ప్రభుత్వం ప్రాము ఖ్యత నిస్తుందని మంత్రి కొండా సురేఖ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ ఆరోగ్యం కాపాడుతామని, ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మంత్రి సురేఖ పేర్కొన్నారు. దౌల్తాబాద్ కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసి వీలైనంత త్వరగా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందిస్తామని మంత్రులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి గాయత్రీ, ఆర్ డి ఓ రాజు తహసీల్దార్ ఫరీనా షేక్, డాక్టర్ దివ్య జ్యోతి , ప్రజాప్రతి నిధులు మదన్ రెడ్డి, ఆవుల రాజిరెడ్డి, రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ సాక్షిగా చెపుతున్న

**-అసత్య ప్రచారాలతో సామాజిక సేవను ఆపలేరు**
**-ఎం ఎస్ ఆర్ యువసేన అధ్యక్షులు సాయి చరణ్**



కొల్చారం (ప్రజాజ్యోతి)

సామాజిక సేవకు భంగం కలిస్తే సహించేది లేదని ఎమ్మెస్సార్ యువసేన అధ్యక్షులు మనీ సాయి చరణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మండలంలోని సంగాయిపేట గ్రామానికి చెందిన మన్నె సాయి చరణ్ గత కొంతకాలంగా సామాజిక సేవలు చేస్తూ ప్రజల మన్నలను పొందుతున్నారు. ఈ తరుణంలో మీడియా పత్రికలో నాపై వచ్చిన అసత్య ప్రచారాల వలన నేను చేసే సామాజిక సేవకు భంగం కలిగించాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు.నేను నిజాయితీగా సంపాదించే డబ్బులు 80 శాతం ప్రజలకే ఖర్చు పెట్టాలని సంకల్పించాలని మండలంలో వినాయక నవరాత్రులు,దేవీ నవరాత్రుల్లో నా యొక్క భక్తి భావనతో ఆయా గ్రామాలలో విగ్రహాల దాతగా వ్యవహరించానని కడు నిరుపేద స్థితిలో ఉన్నవారికి తోచిన సహాయం చేస్తున్నానన్నారు.కుటుంబంలో అనుకోని కారణంగా ఆకస్మికంగా ఏదైనా జరుగితే ఆ కుటుంబాలకు అండగా ఉంటున్నానని అన్నారు. తోటి వారికి సేవ చేయడం నేరమన్నట్టు నాపై అసత్య ప్రచారాలు చేసిన వారిని మునుముందు రోజుల్లో వారికి గుణపాఠం చెప్పి తీరుతానని హెచ్చరించారు . తనపై అసత్య నిరాధార వార్తలు ప్రచురించిన సదరు పత్రిక విలేఖరిపై చర్యలు తీసుకోని కేసు నమోదు చేయాలనీ పోలీస్ స్టేషన్లో ఎస్సై మహమ్మద్ గౌస్ కు సాయి చరణ్ ఫిర్యాదు చేశారు.

# అంత్యక్రియలో పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్



నారాయణఖేడ్ అక్టోబర్ 24(ప్రజాజ్యోతి)

శంకరంపేట (ఎ) మండలం మక్త లక్ష్మపూర్ గ్రామానికి చెందిన బోయిని చంద్రమోహన్ కూతురు అశ్విని (6) ప్రైవేటు పాఠశాల బస్సు ఢీకొని మరణించిన విషయం తెలుసుకొని లక్ష్మాపూర్ గ్రామంలో జరిగిన అంత్యక్రియలో పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ పాల్గొని చిన్నారి అశ్విని భౌతిక దేహాన్ని పూలమాల వేసి నివాళులు అర్పించిన చిన్నారి తండ్రి చంద్రమోహన్ మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పడం జరిగింది. వారితో మాజీ సర్పంచ్ రమేష్, విద్య సంగమేశ్వర్, శంకరంపేట్ టౌన్ అధ్యక్షుడు గంగారెడ్డి, మాజీ ఆత్మ డైరెక్టర్ సత్యం, శంకరంపేట్ టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాను గౌడ్, సుభాష్, జహంగీర్, నరసింహ చారి, రొమాల సాయిలు, గణేష్ మరియు ఇతరులు పాల్గొన్నారు

# చివరి గింజ వరకు కొనుగోలు చేయాలి

**-నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**

**కౌడిపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్ 24 :**

చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు గురువారం మండల పరిధిలోని వెంకట్రావుపేట్, నాగ్సు న్ పల్లి తాండ సలాబత్ పూర్ గ్రామాలలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ముఖ్య అతిథి గా హాజరై ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలో భాగంగా వరి ధాన్యానికి మక్కా జనులకు బోనస్ ఎలాంటి షరతులు విధించకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు గత ప్రభుత్వ హయాంలోనే దళారుల వారి నుండి రైతులను కాపాడేందుకు స్వయంగా ప్రభుత్వమే మద్దతు ధరను ప్రకటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందని గుర్తు చేశారు తడిసిన ధాన్యం తో పాటు చివరి గింజ వరకు దాన్యం కొనుగోలు చేయాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఉమ్మడి మెదక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నహీముద్దీన్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సార రామా గౌడ్ మాజీ సిడిసి చైర్మన్ దుర్గారెడ్డి మాజీ ఎంపీపీ రాజు నాయక్ వైస్ ఎంపీపీ నవీన్ కుమార్ గుప్తా మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ప్రవీణ్



కుమార్ మాజీ సర్పంచులు ఆల్మాయిపేట ఎల్లం చంద్రశేఖర్ గుప్తా ఎంపీడీవో శ్రీనివాస్ తాసిల్దార్ ఆంజనేయులు, ఐ కే పి, ఏపీఎం సంగమేశ్వర్ ఆర్ఐ శ్రీహరి నాయకులు, కాంతరావు, పోలా నవీన్ కుమార్ మనోహర్ రెడ్డి ఊరట్ల శివ సొసైటీ డైరెక్టర్ మల్లేశం తునికి మాజీ ఉప సర్పంచ్ మాణిక్య రెడ్డి రైలాపూర్ మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాసరెడ్డి, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ సారా ప్రతాప్ గౌడ్ ,సర్దార్, ఐకెపి సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు

## రోడ్లపై వరి ధాన్యాన్ని ఆరబెట్టకూడదు

**- ఎస్ఐ మహ్మద్ గౌస్**




**కొల్చారం (ప్రజాజ్యోతి) అక్టోబర్ 24:**

మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రం మెదక్ హైదరాబాద్ 765 జాతీయ రహదారిపై వరి ధాన్యాన్ని ఆరబెట్టకూడదని కొల్చారం పోలీస్ స్టేషన్ ఎస్ఐ మహ్మద్ గౌస్ తెలిపారు. మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల ప్రకారం మెదక్ హైదరాబాద్ జాతీయ రహదారి 765 డి కావడంతో వాహనాల రద్దీ ఎక్కువగా ఉండడం వల్ల అందులోనూ ప్రత్యేక ప్రసిద్ధిగాంచిన ఏడుపాయల వన దుర్గ భవాని ఆలయం వద్దకు హైదరాబాదు నుండి భక్తులు ఎక్కువ సంఖ్యలో వస్తుంటారని అందువలన వాహనదారులు ప్రమాదాలకు గురై అవకాశాలు ఉన్నాయని అందువలన రైతులు రోడ్డుకు ఇరువైపులా ధాన్యాన్ని ఆరబెట్టకూడదని ఎక్కడైనా ఖాళీ స్థలంలో ధాన్యాన్ని ఆరు పెట్టాలని ఎస్ఐ మహ్మద్ గౌస్ రైతులకు సూచించారు.

## ముమ్మరంగా బిజెపి సభ్యత నమోదు కార్యక్రమం



**కొల్చారం (ప్రజాజ్యోతి )అక్టోబర్ :**

కొల్చారం మండలం వరిగుంతం గ్రామంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించిన బిజెపి రాష్ట్ర నాయకులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్చారం మండలంలో బిజెపి సభ్యత్వ నమోదు కు అపూర్వ స్పందన లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల బిజెపి అధ్యక్షుడు దయాకర్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి నాని మండల ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ బూత్ అధ్యక్షులు కృష్ణ అరుణ్ గౌడ్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ గర్ల్స్ హాస్టల్ విద్యార్థులకు స్కూల్ దుస్తులు అందజేసిన తహసిల్దార్ వెంకటేష్

**బషీరాబాద్ అక్టోబర్ 24 ప్రజా జ్యోతి :**

బషీరాబాద్ మండల కేంద్రంలో బీసీ గర్ల్స్ హాస్టల్ విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్ గురువారం రోజు మండల్ తహసిల్దార్ వెంకటేష్, హాస్టల్ వార్డెన్ స్వప్న అందజేయడం జరిగింది. ఈ సందర్భంలో తాసిల్దార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మీకు ఉచితంగా బుక్స్ నోట్,దుస్తులు, భోజనం, అన్ని విధాలుగా మీకు సాయ సహకారాలు గవర్నమెంట్ అందిస్తుంది కాబట్టి మంచిగా చదువుకొని భవిష్యత్తులో మంచి ప్రయోజకులు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు ప్రభుత్వం ఇబ్బంది పెట్టొద్దు





**-విద్యార్థుల యొక్క స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలి**

**-ఏబీవీపీ సంయుక్త కార్యదర్శి శంకర్**

**నారాయణఖేడ్, అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):**

నిరుపేద విద్యార్థుల యొక్క స్కాలర్షిప్ వెంటనే విడుదల చేసి పేద విద్యార్థులకు ఆదుకోవాలని ఏబీవీపీ నారాయణఖేడ్ సంయుక్త కార్యదర్శి శంకర్ డిమాండ్ చేశారు.గురువారం పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద విద్యార్థులతో కలిసి ధర్నా చేశారు. అనంతరం ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని కలశాలలకు రావాల్సిన ఫీజు రీయంబర్స్మెంట్ స్కాలర్షిప్ లు దాదాపు 7800కోట్లు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. దీని కారణంగా వివిధ కళాశాలలో చదువుతున్న పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులు అనేక రకాల ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందన్నారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఎంతో మంది విద్యార్థులు విద్య కు దూరం కావాల్సిన పరిస్థితి, మరోవైపు తెలంగాణ లో నూతనంగా ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను పట్టించుకున్న పాపాన పోలేదు కనీసం విద్యా శాఖకు మంత్రి లేకపోవడం రాష్ట్ర ముఖ్యమంత్రి కి విద్యారంగం మీద ఉన్న చిత్త శుద్ధి అర్థం అవుతుందని అన్నారు. ఈ ప్రభుత్వంతో విద్యార్థులకు ఎలాంటి న్యాయం జరగడం లేదు. స్కాలర్షిప్ లు రాని కారణంగా విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్ళాలి అంటే సర్టిఫికేట్ అవసరం కానీ కలశాల యాజమాన్యం ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికేట్ ఇస్తామని విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. గత కొన్ని రోజులుగా ప్రవేటు యాజమాన్యం రోడ్డెక్కి ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తున్నారు అయిన ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వానికీ సోయి లేకుండా పోయింది.కాబట్టి విద్యార్థులకు న్యాయం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ డిమాండ్ చేశారు.లేని పక్షంలో విద్యార్థుల పక్షాన తప్పకుండా ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని, అలాగే పెండింగ్ లో ఉన్న 7800 కోట్లు స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయకపోతే సెక్రటేరియట్ ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విజయ్. పవన్ రెడ్డి. విగ్నేష్. అభిలాష్. చందు. ప్రశాంత్. నాని. జ్ఞానేశ్వర్. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత మత్తు పదార్థాలు సరఫరా చేస్తే కఠిన చర్యలు తప్పవు

**-నారాయణఖేడ్ డిఎస్పి వెంకటరెడ్డి .**

**నారాయణఖేడ్, అక్టోబర్ 24,( ప్రజా జ్యోతి):**



నిషేధిత మత్తు పదార్థాలు గంజాయి కానీ గుట్కాలు సరఫరా చేస్తే వాహన యాజమాన్యాల పైన చర్యలు తీసుకుంటామని నారాయణఖే డిఎస్పి వెంకటరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని పలు కూడలి వద్ద వాహనాలను తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలు బానిసై తమ జీవితాలను పాడు చేసుకోవద్దని స్తుతించారు, తల్లిదండ్రులు కూడా తమ పిల్లల యొక్క ప్రవర్తన గమనించాలని వారు చేస్తున్న ప్రతిరోజు కార్యక్రమాల పైన దృష్టి పెట్టాలని సూచించారు. ఎవరైనా గుట్కాలు కానీ గంజాయికాని సరఫరా చేసే కటకట పాలవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై విద్య చరణ్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద మహిళ ఆడపడుచులకు కళ్యాణలక్ష్మి భరోసా..

**-ప్రతి ఒక్క నిరుపేదలు సద్వినియోగం చేసుకోగలరు..**
**-ఎమ్మెల్యే పట్లోల డాక్టర్ సంజీవరెడ్డి..**

**నారాయణఖేడ్, అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):**

నిరుపేద మహిళ ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోల డాక్టర్ సంజీవరెడ్డి గురువారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. నిజాంపేట్ మండలం కు చెందిన కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ 116 ,ముఖ్యమంత్రి సహాయ నిధి 37 చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీలకతీతంగా ప్రతి పేదవానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని అందిస్తామన్నారు, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 2 సంవత్సరాల నుంచి 3 సంవత్సరాల వరకు కళ్యాణ లక్ష్మి చెక్కులు, షాది ముబారక్ చెక్కులను ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసి చెక్కులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేసారన్నారు. మా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి మా ప్రజాప్రతినితో ప్రతి ఒక్కరికి పార్టీతో సంబంధం లేకుండా ప్రతి సంక్షేమ పథకం ఇవ్వడం కోసం కృషి చేస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం దరఖాస్తు చేసుకున్న వెంటనే మంజూరు అవుతున్నాయని అని తెలిపారు. గత ప్రభుత్వం కాంగ్రెస్ వారికి చెక్కులు ఇవ్వకుండా వారికి ఇబ్బందుల కలిగించేవారు అన్నారు.గత బీఆర్ఎస్ నాయకుల లాగా



వ్యవహరించకుండా ప్రతి ఒక్కరికి మా ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి పార్టీతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి ప్రతి పథకం అందే విధంగా మా ప్రభుత్వం కృషి చేస్తుంది అని అన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు తహేర్ మండల నాయకులు, రమేష్ చౌహాన్, పండరి రెడ్డి, పిఎసిఎస్ అశోక్ రెడ్డి,రాధ కిషన్ సెట్,లింగా రెడ్డి,శంకర్ ముదిరాజ్, మాజిద్ కౌన్సిలర్,జ్ఞానేశ్వర్ ముదిరాజ్, శ్రీకాంత్ రెడ్డి, శంకర్ గౌడ్, బ్రహ్మం, శ్రీకాంత్, లక్ష్మి మాజీ సర్పంచ్, కాశయ్య మాజీ సర్పంచ్,బక్క యేసు,పండరి,రమేష్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి ఎన్ ఎస్ యు ఐ రఘుపతి రెడ్డి,కృష్ణ మాజీ ఎంపిటిసి మాణిక్యం మాజీ ఎంపీటీసీ, జైపాల్ మాజీ ఉప సర్పంచ్, మూడ్ శ్రీనివాస్ నాయక్, నెహ్రూ నాయక్ తదితర మండల , గ్రామ నాయకులు పాల్గొన్నారు

# పెద్దేముల్ పోలీస్ స్టేషన్ ని తనిఖీ చేసిన డీఎస్పీ

**-ప్రజల సహకారంతోనే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయి**
**-తాండూర్ డీఎస్పీ బాలకృష్ణారెడ్డి**



**తాండూర్ అక్టోబర్ 24 ప్రజా జ్యోతి :**

తాండూర్ సబ్ డిజన్ పరిధిలోని పెద్దేముల్ పోలీస్ స్టేషన్ ను తాండూర్ డిఎస్పి బాలకృష్ణారెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసులు, పలు రికార్డులను ఆయన పరిశీలించారు. అన్ని గ్రామాలలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు ప్రజలతో భాగస్వామ్యం చేయాలన్నారు.అంతే గాకుండ సైబర్ క్రైమ్, సీసీ కెమెరాల పై ప్రజలకు అవగాహన కల్పించాలని పెద్దేముల్ ఎస్సై గిరి కి సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు శాంతిభద్రతల విషయమై ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్కు వచ్చిన ప్రతి ఫిర్యాదును స్వీకరించి ఫిర్యాదుదారుడి సమస్యపై ఆరా తీయాలన్నారు. ఉన్నతాధికారుల ఆదేశానుసారం విధినిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం చేయొద్దన్నారు.

# రాంపూర్ మాజీ సర్పంచ్ యాదగిరి అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

**- కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు. నాగుల గారి మల్లేశం గౌడ్**

**కొల్చారం (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 24:**

రాంపూర్ మాజీ సర్పంచ్ సామల యాదగిరి, అక్రమాలపై చర్యలు తీసుకోవాలని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం పోతంశెట్టిపల్లి టీ జంక్షన్ వద్ద మండల పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడారు. రాంపూర్ మాజీ సర్పంచ్ సామల యాదగిరి గ్రామానికి మంజూరైన బస్తీ దవాకాన నిర్మాణాన్ని తన ఇంటికి సమీపంలో ఆసుపత్రి నిర్మాణం చేస్తున్నారన్న అక్కసు తో కావాలని అడ్డుకుంటున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. గురువారం మెదక్ పర్యటనకు వచ్చిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ దృష్టికి రాంపూర్ బస్తీ దవఖాన నిర్మాణం విషయం తీసుకెళ్లి వెంటనే పనులు ప్రారంభమయ్యేలా చూడాలని మండలంలోని వివిధ గ్రామాలకు పలు అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ కోసం నిధులు మంజూరు చేయాలని కాంగ్రెస్ నాయకులు రాంపూర్ లో వినతి పత్రం సమర్పించారు. మంత్రి వర్యులు వెళ్లగానే గ్రామ మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి ఇంటి వద్ద కూర్చొని మాట్లాడుతున్న సమయంలో సామల యాదగిరి కాంగ్రెస్ నాయకుల పై దాడికి ప్రయత్నించాడన్నారు. కాంగ్రెస్ నాయకులపై అకారణంగా దూషిస్తూ బూతు మాటలతో ఇష్టానుసారంగా దూషిస్తూ దాడికి పాల్పడిన యాదగిరి ఆయన భార్య మాజీ ఎంపీటీసీ సభ్యురాలు మమత లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు . సామల యాదగిరి గ్రామంలో ఒక నియంతలాగా వ్యవహరిస్తున్నారని ప్రశ్నించిన గ్రామస్తులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ప్రజా ప్రతినిధిగా ఉన్న పది




సంవత్సరాలలో గ్రామంలో ఆధిపత్యం చెలాయిస్తూ 20 ఎకరాల వరకు ప్రభుత్వ భూమిని అక్రమంగా కబ్జా చేసినట్లు ఆరోపించారు. ఇప్పుడు ప్రజల సౌకర్యం కొరకు ప్రభుత్వ భూమిలో బస్తీ దవాకాన నిర్మాణం చేపడుతామంటే అడ్డుకొని దాడులకు పాల్పడుతున్నాడని అన్నారు. యాదగిరి ఆయన భార్యపై కొల్చారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మంత్రి ఆదేశాల మేరకు రాంపూర్ లో బస్తీ దావకాన నిర్మాణం పనులు శుక్రవారం ప్రారంభించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో రాంపూర్ మాజీ సర్పంచ్ లు రామ్ రెడ్డి ,వెంకటేశం, విట్టల్ రెడ్డి, కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా నాయకులు మహేందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎల్లు గారి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మారెల్లి అనిల్, తుక్కాపూర్ మాజీ సర్పంచ్ శ్రీశైలం, సంగాయిపేట మాజీ సర్పంచ్ బద్య నాయక్, గౌడ సంఘం మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నాయిని వెంకట్ గౌడ్( గజిని), నాయకులు ఆగం గౌడ్, బండి మల్లేశం, మధుసూదన్ రెడ్డి, అశోక్, సత్యనారాయణ , రాంపూర్ సొసైటీ డైరెక్టర్ యాదగిరి, నెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# 29 న ఎమ్మార్పీఎస్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ధర్మ యుద్ధం మహా సభని విజయవంతం చేసుకుందాం

**-వికారాబాద్ జిల్లా లో ఉన్న నిరుద్యోగులు విద్యార్థులు యువకులు సిద్ధం అవుదాం**
**-ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రవీణ్ మాదిగ**



**బషీరాబాద్ అక్టోబర్ 24 ప్రజా జ్యోతి :**

అక్టోబర్ 29న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాదిగల మహా సభకను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధికారి ప్రతినిధి గజ్జల ప్రవీణ్ మాదిగ ఒక ప్రకటన తెలిపారు ముఖ్య అతిథిగా పాల్గొననున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ మహా సభ విజయవంతం చేయడానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వున్న మాదిగ మరియు బషీరాబాద్ మండలంలో వివిధ గ్రామాల నుంచి ఎస్సీ మాదిగలు ఉప కులాల విద్యార్థి, నిరుద్యోగులు, యువకులు తప్పనిసరిగా హాజరు కావాలని, మాదిగ విద్యార్థులకు నిరుద్యోగులకు బంగారు భవిష్యత్తును అందించాలని అందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పై మరో పోరాటానికి సిద్ధం కావాలని ప్రభుత్వం మేడలు వంచి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయించడానికి సిద్ధం అవుదాం 29న జరిగే ధర్మ యుద్ధం మహా సభ ను విజయవంతం చేద్దాంఅని అన్నారు.

# 6 కోట్ల నిధులు మంజూరు చేయాలని మంత్రులకు వినతి

**-మండల అధ్యక్షులు మల్లేష్ గౌడ్**

**కొల్చారం (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 24**



మండలంలోని పలు గ్రామాలకు అభివృద్ధి పనుల నిమిత్తం 6 కోట్ల నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ ,కొండ సురేఖ లకు కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో గురువారం మండలం మీదుగా మెదక్ వెళ్తున్న తరుణంలో వారికి ఘన స్వాగతం పలికి అభివృద్ధి పనులకు సంబంధించిన వినతి పత్రం అందజేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేందర్ రెడ్డి రాంరెడ్డి, మండల గౌడ సంఘం అధ్యక్షులు నాయిని వెంకట్ గౌడ్,దేవన గారి శేఖర్ మహేశ్వర్ రెడ్డి,చింతల బాలరాజ్ ,శ్రీశైలం, మరెల్లి అనిల్,ఆగం గౌడ్, బధ్యానాయక్, నెల్లి రాజు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మా గ్రామ ప్రభుత్వ భూమిని రక్షించండి

**–జిల్లా అదనపు కలెక్టర్ ను కలిసిన సిరిగిరిపేట గ్రామస్తులు**



**తాండూర్ అక్టోబర్ 24 ప్రజా జ్యోతి:**

వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం సిరిగిరిపేట గ్రామ శివారులోని ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 109లో గల 26ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తుల కబ్జా నుండి కాపాడాలంటూ సిరిగిరిపేట గ్రామ ప్రజలు జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. అదనపు కలెక్టర్ ను కలిసిన వారిలో గ్రామ ప్రజలు బిచ్చి రెడ్డి, మొగులప్ప అరవింద్ రెడ్డి,నర్సిములు, బద్రు, మంత్రి విజయ్ కుమార్, ఆశన్న, దత్త శివకుమార్ తదితరులు ఉన్నారు.

# ద్విచక్ర వాహనం విద్యుత్ స్థంభానికి ఢీకొని వ్యక్తి మృతి



**శామీర్ పేట్, అక్టోబర్ 24,(ప్రజాజ్యోతి):**

ద్విచక్ర వాహనం అదుపుతప్పి విద్యుత్ స్తంభానికి ఢీకొట్టి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బొల్లారం ప్రాంతానికి చెందిన బ్రమయ్య (44), నరసింహ (46) బుధవారం సొంత పని మీద తమ ద్విచక్ర వాహనంపై బొల్లారం నుండీ బాబాగూడ వస్తుండగా, బాబాగూడ శివారులో వాహనం అతివేగంగా, అజాగ్రత్తగా నడపడంతో రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టారు. దీంతో నరసింహకు గాయాలు కాగా, బ్రమ్మయ్య కు ఛాతి భాగంలో తీవ్ర గాయాలు కావడంతో ఓ ప్రైయివేటు ఆసుపత్రికి తరలించారు.పరీక్షించిన వైద్యులు బ్రమ్మయ్య(44) చనిపోయినట్లు గుర్తించారు.మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు శామీర్ పేట్ పోలీసులు తెలిపారు.

# రాజకీయం శాశ్వతం కాదు ప్రజలకు వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం









**–మెదక్ లో నూతన మెడికల్ కళాశాలలో తరగతులు**
**–ప్రారంభించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ,**
**–ఇంచార్జ్ మినిస్టర్ కొండా సురేఖ**
**–పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు,ఎంపీ రఘునందన్ రావు,ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి**
**–మంత్రికి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే డాక్టర్ రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,ప్రిన్సిపాల్ డాక్టర్ రవీందర్**
**–కళాశాలలో కలియతిరిగి పర్యవేక్షించిన మంత్రులు దామోదర్ రాజనరసింహ, కొండా సురేఖ**
**–మెడికల్ కళాశాల విద్యార్థులకు యూనిఫామ్ లు అందజేసిన మంత్రులు, ఎంపీ,**
**–ఆనందంతో తమ అభిప్రాయాలను పంచుకున్న మెడికల్ కళాశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు**

**మెదక్ (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 24 :**

మెదక్ జిల్లా కేంద్రంలో నూతన మెడికల్ కళాశాలలో క్లాసులను ప్రారంభించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ, ఇంచార్జ్ మినిస్టర్ కొండా సురేఖ పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు, ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, ఈ సందర్భంగా మంత్రికి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే డాక్టర్ రోహిత్ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ప్రిన్సిపాల్ డాక్టర్ రవీందర్ ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ మాట్లాడుతూ. మెడికల్ కళాశాలలో తరగతుల ప్రారంభోత్సవం లో పాల్గొనడటం సంతోషంగా ఉందన్నారు.మెడికల్ కళాశాల విద్యార్థులకు శుభాశీస్సులు తెలియజేశారు మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నామ్స్ ట్రీట్ గా ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టుదలతో సీఎం రేవంత్ రెడ్డి నేత్రత్వంలో 8 మెడికల్ కళాశాల లు రావాలని ఎంతో శ్రమించాం పది నెలల వైద్య ఆరోగ్య శాఖ మంత్రి గా తనపై పెద్ద బాధ్యత ఉందన్నారు. సామాన్యునికి ఆరోగ్య పరంగా ఇబ్బందులు కలుగకూడదు దేశంలో, రాష్ట్రం లో అత్యధికముగా డయాబెటీస్ పెరుగుతోంది వ్యాధుల పై అవగాహన ప్రతిఒక్కరికి రావాలి రాష్ట్ర ప్రభుత్వం మేజర్ వ్యాధులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నిర్ణయం తీసుకుందన్నారు. ఐదు క్యాన్సర్ సెంటర్లు ఉండాలి ప్రభుత్వ వైద్యం అందరికి అందుబాటులో ఉండేలా కృషి చేస్తున్నాం 90 శాతం ట్రిట్మెంట్ అనేది హైదరాబాద్ కు వెళ్లకుండా జరగాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. మెడికల్ కళాశాలకు ఇన్ఫ్రాస్ట్రక్షర్ రూ 187 కోట్లతో అత్యాధునిక హంగులతో మెడికల్ కళాశాల నిర్మించాబోతున్నాం రాబోయే విద్యా సంవత్సరం నర్సింగ్, పారా మెడికల్ కళాశాల మంజూరు చేస్తాం రాజకీయాలు శాశ్వతం కాదు ప్రజలకు వైద్యం, విద్య, సంక్షేమం అందించాలన్నదే మా ప్రభుత్వం లక్ష్యం తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారులు విస్తరించబడ్డాయి యాక్సిడెంట్ ల దృశ్య వైద్యం తొందరగా అందించాలన్నదే మా ప్రభుత్వ ఉద్దేశ్యం తెలంగాణ లో హైవే లపై 74 ట్రామా సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాం అన్నారు.

**ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి మాట్లాడుతూ**

మెదక్ లో మెడికల్ కళాశాల ప్రారంభించడం చారిత్రత్మాక దినం అని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో విద్య, వైద్యం అవసరం మెదక్ లో నర్సింగ్ కళాశాల ఏర్పాటుచేయాలనీ విజ్ఞప్తిచేశారు. ప్రతిజిల్లాకు మెడికల్ కళాశాల పెట్టాలన్నది కెసిఆర్ కల అని అందరి కృషితోనే మెదక్ లో మెడికల్ కళాశాల వచ్చిందన్నారు.

**ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ**

మెదక్ ఎప్పుడో అభివృద్ధి చెందాలి ప్రధానిగా మోడీ 327 కొత్త మెడికల్ కళాశాలలు ఇచ్చారు.వైద్య విద్యకు మోడీ ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నారు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి కి వినతిపత్రం అందించా తెలంగాణ కు ఏయిమ్స్ ఇచ్చింది మోడీ మోడీ ప్రభుత్వమే అన్నారు పేదలకు ఫ్రీ గా ఉచిత వైద్యం అందించాలన్నదే మోడీ సర్కార్ లక్ష్యం మెదక్ లో తొందరగా సొంత భవనం నిర్మించి ఇవ్వాలని ఆరోగ్య శాఖ మంత్రి కి విజ్ఞప్తి చేశారు.

**మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ రోహిత్ రావు మాట్లాడుతూ**

మెడికల్ కళాశాలతో మెదక్ ప్రజల చిరకాలవాంఛ నెరవేరింది నేనూ వైద్యున్ని. మీకు ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తేవాలి మాటల్లో కాదు చేతల్లో చేసి చూపిస్తాను అని అన్నారు.

**జిల్లా ఇంచార్జ్ మినిస్టర్ కొండా సురేఖ మాట్లాడుతూ**

మెడికల్ చదువులో చదివిన చదువుకు ప్రాధాన్యత ఉంటుంది మెడికల్ విద్యార్థులు నిత్యవిద్యార్థులు నిరుపేదలకు వైద్యం అందించాలి వైద్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తున్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ అని అన్నారు.మెదక్ లోని మెడికల్ కళాశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తాం విద్యార్థులు ఉత్తమ డాక్టర్లు గా కావాలి నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు కృషిచేస్తాం విద్యార్థులు తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలి కళాశాల తరగతుల ఓపెనింగ్ లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు.

# అల్లాదుర్గంలో వాల్మీకి విగ్రహ ప్రతిష్ట కోసం భూమి పూజ

అల్లాదుర్గం అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి)

మండల కేంద్రమైన అల్లాదుర్గం లోని ఐబి చౌరస్తా చామన్ వద్ద వాల్మీకి విగ్రహ ప్రతిష్ట కోసం గురువారం నాడు భూమి పూజ చేసి ముదిరాజ్ జెండాను ఎగరవేశారు. మండలంలోని అన్ని గ్రామాల ముదిరాజ్ లు అల్లాదుర్గం ఐబి చౌరస్తా చమన్ వద్దకు చేరుకొని ముదిరాజులందరూ ముదిరాజ్ జెండాను ఎగురవేసి అక్కడ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఎం బేతయ్య, మాజీ ఎంపీటీసీ కే దశరథులు మాట్లాడుతూ ముదిరాజులు ప్రతి గ్రామంలో ఐక్యతతో ఉన్నప్పుడే తమ హక్కులను సాధించుకుంటామని వారు అన్నారు. ముదిరాజులు ఆర్థికంగా అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని అందరూ కలిసికట్టుగా ఉన్నప్పుడే ఏదైనా సాధించుకోవచ్చునని పేర్కొన్నారు. ముదిరాజులు డి గ్రూపులో ఉన్నందున ప్రభుత్వ పరంగా సరిగా అభివృద్ధి చెందలేకపోతున్నామని విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ముదిరాజులను రాజకీయంగా వాడుకుంటున్నారే తప్ప ముదిరాజుల ఆర్థిక స్థితిగతులను తెలుసుకొని ముదిరాజులను డి గ్రూప్ నుండి ఏ గ్రూపులోకి మార్చాలని ముదిరాజులు పోరాటాలు చేస్తున్నప్పటికీని ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. అందువల్ల ముదిరాజులు రాజకీయంగా చైతన్య వంతులై పోరాటాలు సాగిస్తే తప్ప తమ హక్కును సాధించుకోలేమన్నారు. ముదిరాజులు అక్షరాస్యతలో వెనుకంజలో ఉన్నారని అందువల్ల ప్రతి ఒక్కరు చదువుకోవాలని అలాంటప్పుడే



ముదిరాజులు చైతన్యవంతులై తమ పోరాటాలకు ముందుంటారని ఆశాభవం వ్యక్తం చేశారు. అన్ని కుల సంఘాలకు న్యాయం జరుగుతుంటే ముదిరాజ్ కుల సంఘాలకు రిజర్వేషన్లు కానీ రాజకీయంగా కానీ సరిగా పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు ఇప్పటికైనా ప్రభుత్వం ముదిరాజుల సమస్యలను గుర్తించి ముదిరాజులను డీ గ్రూప్ నుండి ఏ గ్రూపులోకి మార్చేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అల్లాదుర్గం ఐబి చౌరస్తా వద్ద త్వరలోనే ముదిరాజు సంఘాల నాయకత్వంలో వాల్మీకి విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు . ఈ కార్యక్రమంలో అల్లాదుర్గం ముదిరాజులతోపాటు మండలంలోని అన్ని గ్రామాల ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# హలో మాల ఛలో నాగర్ కర్నూల్...

- మాలల ఆత్మ గౌరవ సభని విజయవంతం చేద్దాం
- మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బ్యాగారి వెంకటయ్య
- అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ముత్యాప్ప

పరిగి, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి):

పరిగి పట్టణ కేంద్రంలోని డా.బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు మాలల ఆత్మగౌరవ సభ వాల్ పోస్టర్ ను మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బి వెంకటయ్య. అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ముత్యప్ప ల ఆధ్వర్యంలో గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఈ నెల 27 న నాగర్ కర్నూల్ పివి రావు సభ ప్రాంగణంలో జరిగే మాలల ఆత్మగౌరవ సభ కార్యక్రమాని విజయవంతం చేయాలని, ఈ సభకు ప్రతి ఒక్కరు పాల్గొని మాలల ఐక్యతను చాటి చెప్పాలని అన్నారు. మాల సంఘాల నాయకులు, ఉద్యోగులు, మాల బంధువులు అందరూ పాల్గొనాలని



కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మంచనపల్లి శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షులు ఎన్.నర్సింలు, ప్రధాన కార్యదర్శి ఎం నర్సింలు, కార్యవర్గ సభ్యులు, జంగయ్య, రమేష్, హనుమప్ప, మాల మహానాడు నాయకులు మాటుగూడెం వెంకటయ్య, మాదారం వెంకట్, కంకల్ హనుమంతు, శ్రావణ్ కుమార్, లక్ష్మీదేవి పల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు పోడు భూములపై హక్కులు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

- పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి

చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 24 :

వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్రంలో పోడు భూములకై హక్కు పత్రాలు కల్పించడం కొరకు చౌడాపూర్ మండల పరిధిలోని మక్త వెంకటాపూర్ గ్రామంలో గురువారం రోజు కలెక్టర్ ప్రతీక్ జైన్,గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రతీక్ జైన్,ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ...అటవీ నివాసితుల చట్టం 2006లో పార్లమెంటు ద్వారా చేయబడి 2007 డిసెంబర్ 31 నుంచి ఈ చట్టం అమల్లోకి వచ్చి, దీని ద్వారా తరతరాల నుంచి అడవి పై ఆధారపడి జీవనాధారం పొందుతున్న గిరిజన తెగలకు హక్కులు కల్పించడాని కై, ఈ చట్టం ప్రకారం 2005 డిసెంబర్ నాటికి అటవీ భూమిలో నివాసం ఉండి సాగు చేస్తూ ఆ భూమిపై జీవనాధారం సాగించే గిరిజనులకు మాత్రమే పోడు భూములకై హక్కు పత్రాలు ఇస్తామని కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.సాగులో లేకుండా చెట్లను నరకడం గానీ భూమిని ఆక్రమించడం గాని అలాంటి చర్యలకు పాల్పడితే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని అలాంటి వాటిని ఉపేక్షించబోమని అన్నారు. మందిపాల్ గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న 208 సర్వేనెంబర్ లో గల అసైన్మెంట్ భూమి 143 ఎకరాలు మాత్రమే ఉంది అని, అట్టి భూమిని ఇవ్వడానికి సాగులో ఉంటే సర్వే చేసి అర్హులైన రైతులకు పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. పోడు భూములకై హక్కు పత్రాలు



గిరిజనులకు మాత్రమే ఇస్తామని,ఎస్సీ,బీసీలకు ఇవ్వరని అన్నారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పోడు వ్యవసాయం చేస్తూ ఇప్పటివరకు పట్టాలు పొందని గిరిజనులకు హక్కు పత్రాలు కల్పించి పోడుగోడుకై వీడ్కోలు పలకడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి అన్నారు.పోడు భూముల పట్టాలు సాగులో ఉండే అర్హులైన రైతులకు మాత్రమే దక్కేలా తగిన జాగ్రత్తలను తీసుకోవాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అధికారులను ఆదేశించడం జరిగింది.రైతులు ఎవరు అధైర్య పడవద్దు అని పోడు భూములపై,అసైన్మెంట్ భూములపై హక్కు పత్రాలు సమర్పించిన తర్వాత బ్యాంకర్లతో,వ్యవసాయ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి ఈ భూములపై రైతు భరోసా,రైతు బీమా,వ్యవసాయానికై ఋణ సదుపాయం కల్పించడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు.

## యాదవ్ సదర్ సమ్మేళనం విజయవంతం చేద్దాం..!



నందిగామ, అక్టోబర్ 24(ప్రజాజ్యోతి):

యాదవుల సంస్కృతి సంప్రదాయాలను భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ సదర్. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలో యాదవ్ సదర్ సమ్మేళనం ఐక్యన యాదవ్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవుల సంస్కృతి సంప్రదాయాలను భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగ సదర్ అని అన్నారు. వచ్చే నెల నవంబర్ 10వ తేదీన సదర్ పండుగను యాదవులు బారీ సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గడ్డం శ్రీనివాస్ యాదవ్, నడికూడ రఘునాథ్ యాదవ్, యాదగిరి యాదవ్, జంగ నరసింహ యాదవ్, ఆలుగడ్డ ప్రవీణ్ యాదవ్, వెంకటేష్ యాదవ్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

- చేవెళ్ల మండల ఉపాధ్యక్షులు గౌండ్ల కృష్ణ గౌడ్
- మల్కాపూర్ గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం



చేవెళ్ల అక్టోబర్ 24(ప్రజా జ్యోతి):

గ్రామాలలో బిజెపి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని చేవెళ్ల మండల బిజెపి ఉపాధ్యక్షులు గౌండ్ల కృష్ణ గౌడ్ అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో మండల ఉపాధ్యక్షుడు గౌండ్ల కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఇంటింటికి తిరిగి నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ గౌడ్ మాట్లాడుతూ... గ్రామాలలో పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన పేరుతో ప్రజలను మోసం చేసిందని అన్నారు. దేశ రక్షణ బిజెపి పార్టీతోని సాధ్యమని ప్రజలంతా మోదీ నాయకత్వాన్ని కోరుకున్నారు గనుకే మూడోసారి దేశానికి ప్రధానిగా మోదీ ఎన్నికయ్యారని గుర్తు చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ సత్తా చూపాలన్నారు. గ్రామాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఆంజనేయులు గౌడ్, శర్వా లింగం, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, పెద్దోళ్ల కృష్ణ, మాణిక్యం, వెంకటేష్, గ్రామ బూత్ అధ్యక్షుడు శ్రీకాంత్, మల్లేష్, శివకుమార్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళను దారుణంగా హత్య చేసిన నిందితుడికి జీవిత ఖైదు

**అబ్దుల్లాపూర్ మెట్ అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి) :**

ఓ మహిళను బండరాయితో కొట్టి దారుణంగా హత్య చేసిన నిందితుడికి న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అంజిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం 2021 నవంబర్ 12న వృత్తిరీత్యా ట్యాంకర్ డ్రైవర్ అయిన వేముల గోపి సంపూర్ణ హోటల్ ఎదురుగా ఔటర్ రింగ్ రోడ్డు పెద్ద అంబర్పేట్ గండి చెరువు బ్రిడ్జి దగ్గర సర్వీస్ రోడ్డు ప్రక్కన వాగులో గుర్తుతెలియని సుమారు 30-35 సంవత్సరాల వయస్సు గల మహిళ నీటిలో తేలుతూ మృతి చెంది ఉన్నదని ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు అబ్దుల్లాపూర్మెట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికీ ఆ మహిళకు సంబంధించిన వివరాలు తెలియలేదని,మహిళా హత్య కేసులో నిందితుడిగా సూర్యాపేట జిల్లా మట్టంపల్లి మండలం చౌటుపల్లి గ్రామానికి చెందిన షేక్ బడే మియా గా గుర్తించడం జరిగిందన్నారు. విచారణ సమయంలో సాక్ష్యాలను సేకరించి నిందితుడిని అరెస్టు చేసి జ్యుడీషియల్ కస్టడీకి తరలించి దర్యాప్తు పూర్తయిన అనంతరం చార్జిషీట్ దాఖలు చేశామన్నారు.నిందితుడిపై నల్లగొండ జిల్లా చింతపల్లి పోలీస్ స్టేషన్ లో పలు హత్య నేరం కేసులు నమోదు అయ్యి ఉన్నాయని ఇన్స్పెక్టర్ అంజిరెడ్డి తెలిపారు. గురువారం ఎల్బీనగర్ రంగారెడ్డి జిల్లా కోర్టులో న్యాయమూర్తి హరీష నిందితుడికి జీవిత ఖైదు విధించడంతోపాటు పదివేల రూపాయలు జరిమాన విధించడం జరిగిందన్నారు. ఈ కేసులో దర్యాప్తును చేపట్టి నిందితుడికి శిక్షపడేలా కృషిచేసిన పోలీసులను రాచకొండ సిపి సుధీర్ బాబు, ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్, వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి అభినందనలు తెలియజేశారు.



# పేదింటి మహాలక్ష్మిలకు వరం"కల్యాణ లక్ష్మి"పథకం: ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 24(ప్రజా జ్యోతి)**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై 23 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ చెక్కులు, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... ఆడపిల్లల పెళ్లి పుట్టినింటి వారికి భారం కాకూడదని ప్రభుత్వం అందజేస్తున్న కల్యాణ లక్ష్మి / షాది ముబారక్ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఇంచార్జి మునిసిపల్ కమీషనర్ దిలీప్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ ప్రభుదాస్, ఆర్ఐ నరేందర్ రెడ్డి, కార్పొరేటర్లు,కో ఆప్షన్ సభ్యులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# హలో మాదిగ ఛలో తుక్కుగూడా

**-మాదిగ ధర్మ యుద్ధ మహాసభను విజయవంతం చేయండి**
**- ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ**



**చేవెళ్ల అక్టోబర్ 24(ప్రజా జ్యోతి):**

అక్టోబర్ 29 న తుక్కుగూడ లో జరిగే ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాదిగ ధర్మ యుద్ధ మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ అన్నారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఊరెంట ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో చేవెళ్ల నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ల నరసింహ మాదిగ, ఎంఎస్పి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కేసారం శంకరరావు మాదిగ హాజరై మాట్లాడుతూ... ఈనెల 29 న తుక్కుగూడలో నిర్వహిస్తున్న మాదిగల ధర్మ యుద్ధ మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎస్సీ రిజర్వేషన్ల ప్రక్రియ పై తెలంగాణ ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుపై ప్రభుత్వంపై మరో పోరాటానికి సిద్ధం కావాలని ప్రభుత్వం మెడలు వంచి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయించడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా మాదిగ మరియు ఉపకులాల విద్యార్థి నిరుద్యోగులు యువకులు తప్పనిసరిగా హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కాడిగళ్ల ప్రవీణ్ కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ షాబాద్ మండల ఇన్చార్జ్ చేవెళ్ల మల్లికార్జున్ మాదిగ, మొయినాబాద్ మండల ఇన్చార్జ్ కొండిగారి మహేందర్ మాదిగ, సత్యానందం, బాల్ లింగం భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన పిఏసి చైర్మన్ గాంధీ

**శేరిలింగంపల్లి,అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి):**



శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో జరిగిన అన్ని విభాగాల అధికారుల తో జరిగిన సమీక్షా సమావేశంలో జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి,అడిషనల్ డీసీపీ జయరాం రెడ్డి,డీసీలు ముకుంద రెడ్డి,మోహన్ రెడ్డి,సురేష్, సుల్తానా,జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం, జలమండలి,టౌన్ ప్లానింగ్, రెవెన్యూ పోలీస్,ట్రాఫిక్, అర్బన్ బయో డైవర్సిటీ, విద్యుత్,స్ట్రీట్ లైట్స్,ఇతర విభాగం అధికారులతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు,చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై సమీక్షా సమావేశం నిర్వహించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ.. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని,సమిష్టి కృషి తో శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి కి ప్రతి ఒక్కరు కృషి చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు,చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై చర్చించడం జరిగింది.ప్రజల సౌకర్యార్థం ట్రాఫిక్ రహిత సమాజం కోసం ట్రాఫిక్ మెరుగుదల పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,ట్రాఫిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ప్రత్యేక డ్రైవ్ పెట్టి ఫూట్ పాత్ ల అక్రమాలను తొలగించాలని, ఫూట్ ఫాత్ ఆక్రమించిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని,బాటసారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని , ప్రజలకు మెరుగైన సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ముఖ్య కూడలి(జంక్షన్)లను సుందరవణంగా తీర్చిదిద్దుతామని,పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని,అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని,అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని,అవసరమైతే ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అధిక మొత్తంలో నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని,పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడలని,అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని,అదేవిధంగా మంజీర పైప్ లైన్ రోడ్డు నిర్మాణం పనులు వెంటనే చేపట్టాలని, శ్రీదేవి థియేటర్ నుండి అమీన్ పూర్ రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన చేపట్టాలని,గంగారాం హనుమాన్ దేవాలయం ప్రధాన రహదారి నుండి అపర్ణ వరకు లింక్ రోడ్డు పనులు త్వరితగతిన ప్రారంభంయ్యేలా చూడలని, ప్రజఅవసరాల దృష్ట్యా లింక్ రోడ్ల పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడలని,కూడలి ల సుందరి కరణ చేపట్టాలని,చెరువుల సుందరికరణ, పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని,అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీ పడకూడదు అని, అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.మంచి నీటి సమస్యలు తలెత్తకుండా చూడలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని, మురుగు నీటి వ్యవస్థ పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,ఎక్కడ మురుగు నీరు రోడ్ల ప్రవాహం లేకుండా చూడలని , డ్రైనేజి సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కారం అయ్యేలా చూడలని , కాలనీలలో మెరుగైన జీవన ప్రమాణాలు చేపట్టాలని జలమండలి అధికారులకు తెలియచేసారు.వర్షాల వలన దెబ్బ తిన్న రోడ్ల ను వెంటనె పునరుద్ధరించాలని,రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని, కాలనీ లలో నెలకొన్న విద్యుత్ సమస్యల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, అవసరమున్న చోట విద్యుత్ స్తంభాల స్థాన భ్రంశం పై చర్యలను చేపట్టాలని, వీధి దీపాలు సక్రమంగా వెలిగేలా చూడలని అధికారులకు పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్, జలమండలి,రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, పోలీస్, ట్రాఫిక్, అర్బన్ బయో డైవర్సిటీ,విద్యుత్,, స్ట్రీట్ లైట్స్ విభాగం ఉన్నత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# జిమ్స్ పీడియోట్రిక్ పిజి బృందం గర్భిణి బాలింతలకు అవగాహన సదస్సు..!

**నందిగామ, అక్టోబర్ 24(ప్రజాజ్యోతి):**

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్ గ్రామంలో గల జిమ్స్ మెడికల్ బృందం ఆధ్వర్యంలో నందిగామ మండల పరిధిలోని నర్సప్పగూడ గ్రామంలో గర్భిణీ స్త్రీలు బాలింతలకు అవగాహన సదస్సు నిర్వహించారు. డా. భవ్య శిఖా, డా. విరాజ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పిల్లలకు వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. వరల్డ్ పోలియో డే సందర్భంగా ప్రతి పిల్లలకి రెండు చుక్కల వల్ల వారి జీవితాలకి బంగారు భవిష్యత్తు ఇస్తుందని అన్నారు. పి.జి విద్యార్థులు సూచీ, అభినయ, లహరి, రూఫియా తదితరులు పాల్గొన్నారు.



# 27న జరిగే సదర్ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

**-సదర్ సమ్మేళనం- యాదవుల ఆత్మగౌరవం**
**-వేల్పుల యాదమల్లయ్య యాదవ్**
**-యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు**
**-కొత్తపల్లి ఆనంద్ యాదవ్**
**-విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు**



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

ఈనెల 27న హైదరాబాద్ లోని ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే యాదవ సదర్ సమ్మేళనానికి యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి పెద్ద ఎత్తున యాదవ సోదరులు తరలి రావాలని యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల యాద మల్లయ్య యాదవ్ , యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి ఆనంద్ యాదవ్ లు పిలుపునిచ్చారు. గురువారం భువనగిరి పట్టణంలోని ఎస్ వి హోటల్ లో యాదాద్రి భువనగిరి జిల్లా యాదవ సంఘం ఆధ్వర్యంలో "సదర్ ఉత్సవాల పోస్టర్" ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యాదవ నాయకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం యాదవ సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా జరుపుకునే సదర్ సమ్మేళనానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్, బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ , మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ హాజరవుతారని వారు తెలిపారు. ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే సదర్ సమ్మేళనం అంజన్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.యాదవ సంస్కృతిలో భాగంగా నిర్వహించే ఈ సదర్ సమ్మేళనం యాదవుల ఆత్మగౌరవానికి ప్రతీక అని వారన్నారు. సదర్ సమ్మేళనం గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో భువనగిరి మాజీ ఎంపీపీ తోటకూర వెంకటేష్ యాదవ్, యాదవ సంఘం రాష్ట్ర నాయకులు శెట్టి బాలయ్య యాదవ్, యాదవ సంఘం జిల్లా నాయకులు వడిచెర్ల కృష్ణ యాదవ్, రాసాల దత్తు యాదవ్, మంద జంగయ్య యాదవ్, మదనబోయిన నరేష్, కృష్ణ యాదవ్, యాదవ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పాక జహంగీర్ యాదవ్, జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా గౌరవ సలహాదారు కొడారి వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు మారుతున్న పార్టీలు మారుతున్న సమస్యల పరిష్కారం శూన్యం

**-మారబోయిన రవి యాదవ్**



శేరిలింగంపల్లి, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి):

శేరిలింగంపల్లి నియోజకవర్గం పాపిరెడ్డి కాలనీలో గురువారం బీ ఆర్ ఎస్ యువ నాయకుడు మరబోయిన రవి యాదవ్ పర్యటించి అక్కడ ఉన్న అండర్ పాస్ బ్రిడ్జ్ సమస్యపై గొంతెత్తి మాట్లాడడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి సమస్యలు ఎక్కువ అవుతున్నాయి కానీ తక్కువ కావట్లేదు గత 20 ఏళ్ల నుండి ప్రతి ఒక్క నాయకుడు పదవిలో ఉన్నప్పుడు దాన్ని వచ్చి చూడడం జరుగుతుంది మంచి చేస్తామని చెప్పడం జరుగుతుందని ఇంతవరకు ఎటువంటి అధికారి గాని ఏ పార్టీ నాయకుడు గాని పట్టించుకోవడమే జరగలేదు. ప్రభుత్వాలు మారుతున్నాయి పార్టీలు మారుతున్నారు గాని ఎటువంటి ఒక్క నాయకుడు కూడా వచ్చి దాని మారుద్దాం అని చెప్పి ఒక అడుగు ముందుకు వేయడం జరగట్లేదు. ఎంతో మందికి రాకపోకలకు చాలా ఇబ్బంది కలుగుతుంది ఎంతోమంది ఈ పాపి రెడ్డి కాలనీ వాసులకు,వలస వచ్చిన కూలీలే వాళ్లకు సహాయం చేయకపోగా వాళ్ళని ఇంకా ఇబ్బందులు ప్రభుత్వం గురిచేస్తుంది. ఎమ్మెల్యేలు కార్పరేటర్లు పదవి కోసం పాట్లు పడుతున్నారు గాని ప్రజల కోసం ఏమాత్రం ఆలోచించడం లేదు. హైడ్రా పేరుతో నిరుపేద ఇల్లులను కూలగొట్టడం వాళ్ళకి ఇబ్బంది పెడుతున్నారు తప్ప దానివల్ల ఏమి మంచి జరుగుతుంది అని గొంతు ఎత్తి ప్రశ్నిస్తున్నాను. రోజుకి 30 వేల నుండి 40000 మంది ప్రజలు వెళ్లేదారి దాని పట్టించుకోవడం లేదు ఈ ప్రభుత్వం ఎన్నో రోజులు ఉండదు మళ్లీ టిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది ఈ నాయకులకు ఎలా బుద్ధి చెప్పాలో అలా బుద్ధి చెబుతుంది. 2021 లో 20 లక్షలు పెట్టి మరమ్మత్తులు చెప్పించారని చెప్పారు మన ఎమ్మెల్యే గాంధీ. మరి 20 లక్షలు పెడితే ఇది ఇలానే ఉంటుందా అని మరబోయిన రవి యాదవ్ ప్రశ్నిస్తు ప్రజలకు మాయమాటలు చెప్పి మభ్య మాటలు చెప్పుతూ ముందుకు సాగుతూ పోతున్నారు ఇప్పటికైనా మీ గల్ల పెట్టెలు నింపుకోకుండా ప్రజల కోసము ఒక రూపాయి ఖర్చు పెట్టడానికి ముందుకు రావాలని కోరుతున్నాను. ఈ అండర్పాస్ బ్రిడ్జి సమస్య పరిష్కరించకపోతే ఇంకా పెద్ద ఎత్తున అందులోనా చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ మన శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మరియు కార్పొరేటర్ వారిని అడుగు అడుగున హెచ్చరిస్తాము . అదేవిధంగా మన జాతీయ రహదారికి అనుసంధానంలో ఉన్న శేరిలింగంపల్లి ప్రధానమైన అండర్ పాస్ బ్రిడ్జి కింద కూడా ఈరోజు పర్యటించడం జరిగింది అండర్ పాస్ పనులు జరుగుతున్నాయి అని ప్రజలుకు చెబుతూ కనీసం భద్రత చర్యలు చేపట్టకుండా హలాగే రైట్ సైడ్ కాలువను తెరిచి ఉంచారు.ఎవరైనా దురదృష్టవశతం ఏ వాహనం గానీ తెరిచి ఉన్న కాలువ లో పడితే ఆ గుంతలో మనిషి కనిపించేనంతగా లోతుగా కలవ ఉంది . అయినా ఈ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు రోజుకి మూడు నుంచి నాలుగు లక్షల వాహనాలు ఐటి ఉద్యోగులు, స్కూల్ బస్సులు, కాలేజీ బస్సులు, ఎక్కువ రద్దీ ఉండే ప్రదేశం ఆయనే ఈ ప్రభుత్వం ఎటువంటి వాటిని చర్య తీసుకోవడం లేదు. ఎన్నిసార్లు చెప్పినా నిమ్మకు నీరెట్టినట్టే ఈ ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోకుండా వ్యవహరిస్తుంది. అలాగే ఈ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను ప్రజలకు అందించకుండా ఎంతో ఇబ్బందులకు గురిచేస్తుంది. ఈ కార్యక్రమంలో కే. ఎన్ రాములు,రాజేశ్వరమ్మా, లింగం శీను,బుయ్య మల్లేష్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్,ప్రసాద్, శ్రీశైలం యాదవ్,నవీన్ గౌడ్, గంగాధర్ గౌడ్ సత్యనారాయణ గౌడ్,రాజు గౌడ్,మున్నా,చారి, గడ్డం శ్రీను, ప్రభాకర్ గౌడ్,రాజు, రమాదేవి, శేషికాల, సుజాత గౌడ్,స్వరూప,దివ్య, నీరూప,సుజాత, సాయి నందన ముదిరాజ్, పట్లోళ నరసింహా రెడ్డి,రెవెళ్ల జమ్మయ్య తదితరులు పాలుగోన్నారు.

# బీరప్ప నగర్ అయ్యప్ప ఆలయంలో శ్రీ ధర్మశాస్త్ర అన్న ప్రసాద సేవా

**-సమితి గోపాల్ రెడ్డి స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప అన్నదాన కార్యక్రమం**



కుత్బుల్లాపూర్ అక్టోబర్ 24(ప్రజా జ్యోతి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 డివిజన్ జీడిమెట్ల లోని బీరప్ప నగర్ అయ్యప్ప ఆలయంలో శ్రీ ధర్మశాస్త్ర అన్న ప్రసాద సేవా సమితి గోపాల్ రెడ్డి స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, నారెడ్ల మధుసూదన్ రెడ్డి, కృష్ణ సుధాకర్, కృష్ణ, నాగరాజు, నవీన్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజలు, పలు కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు కలిసి పలు వినతి పత్రాలు,ఆహ్వాన పత్రాలు అందజేశారు.



కుత్బుల్లాపూర్ అక్టోబర్ 24(ప్రజా జ్యోతి) :

ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా తాను పనిచేస్తానని, కాలనీలలో బస్తీలలో నెలకొన్న సమస్యలపై అధికారులతో మాట్లాడి సత్వర చర్యలు తీసుకుంటామని, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి కాలనీలు బస్తీల అభివృద్ధికి తోడ్పడతానని కూన శ్రీశైలం గౌడ్ గారు హామీ ఇచ్చారు.మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్

# రాష్ట్రస్థాయి క్రీడ పోటీలకు విద్యార్థులు ఎంపిక

జగదేవపూర్, అక్టోబర్24(ప్రజాజ్యోతి):



ఎస్ జీఎఫ్ రాష్ట్ర స్థాయి ఖోఖో కుకునూర్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లా ఖోఖో క్రీడ పోటీల్లో విద్యార్థులు రుచిత, కీర్తన, నవ్య ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనారు. ఈ నెల 27, 28 తేదీల్లో కామారెడ్డిలో జరిగే పోటీల్లో పాల్గొనున్నారని తెలిపారు. విద్యార్థులు ఎంపిక పట్ల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, పీఈటీ అశోక్ అభినందించారు.

## ఏమ్మార్వో కార్యాలయంకి ఫ్యాన్లు కుర్చీలు అందజేసిన వంగ రాజేశ్వర్ రెడ్డి



**నంగునూర్ ప్రజాజ్యోతి :**

నంగునూరు మండలం కేంద్రంలోని ఏమ్మార్వో కార్యాలయంకి ఫ్యాన్లు కుర్చీలు 25,000/- రూపాయలు విలువ గల వస్తువులను ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి స్థానిక ఏమ్మార్వో సరిత రెవెన్యూ ఇన్స్పెక్టర్ల లింగం జయసూర్య కార్యాలయ సిబ్బంది సమక్షంలో అందజేశారు ఏమ్మార్వో కార్యాలయంకి ఫ్యాన్లు కుర్చీలు అందజేజేశారు ఈ కార్యక్రమంలో విఆర్ఆర్ టీం సభ్యులు గోవిందారం రవి, భిక్షపతి, సంపత్ యాదవ్ మధు కొల శ్రావణ్ గౌడ్ సురేష్ వంశీ ఏమ్మార్వో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

**-రాయపోల్ ఎంపీఓ శ్రీనివాస్**

**-రాయపోల్ ఏపిఎం ఆస కిషన్**



**రాయపోల్ అక్టోబర్ 24 ప్రజా జ్యోతి :**

రైతులు పండించిన వరి ధాన్యం విక్రయించడానికి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని,ఆ కొనుగోలు కేంద్రాలలోనే రైతులు ధాన్యం విక్రయించాలని రాయపోల్ ఐకేపీ ఏపీఎం కిషన్ కిషన్,ఎంపీవో శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని గొల్లపల్లి, రామారం,రాంసాగర్, అంకిరెడ్డిపల్లి, వడ్డేపల్లి, ఎల్కల్ గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా కొనుగోలు కేంద్రానికి తరలించి తగిన గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఐకెపి సిబ్బంది అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తారని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియం చేసుకోవాలని పేర్కొన్నారు. వరి కోతలు ప్రారంభమైన నేపథ్యంలో ఐకెపి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ధాన్యం వచ్చిన వెంటనే తేమశాతం పరిశీలించి వెంటనే తూకం వేయాలని సూచించారు. వానకాలం సీజన్లో రైతులు ఎక్కువ శాతం వరి సాగు చేశారని ధాన్యం కూడా అధిక శాతం వచ్చే అవకాశం ఉందని ఐకెపి సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండి వారికి కావాల్సిన సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఐకెపి సీసీలు రాజేశ్వరరావు, ప్రవిణ్ కుమార్, కిష్టయ్య, రవీందర్, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, బిజెపి మండల అధ్యక్షులు రాజా గౌడ్,బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు పెయింటర్ రవి, నాయకులు వెంకట్, మాజీ సర్పంచ్ చిరంజీవి, వివోఏ శోభ, ఫీల్డ్ అసిస్టెంట్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గృహకల్ప స్థలాలను, చిరు వ్యాపారుల షాపులను కాపాడాలని కలెక్టర్ కి, ఎమ్మెల్యే కి వినతి పత్రాలు అందజేసిన ఆర్జీకే నాయకులు.

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 24(ప్రజా జ్యోతి)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట 126 డివిజన్, రాజీవ్ గృహకల్ప సముదాయానికి సంబంధించిన సర్వేనెంబర్ :-348/1 లోని స్థలాలని కాపాడాలని ఆర్జీకే నాయకులు గురువారం జిల్లా కలెక్టర్ కి, స్థానిక ఎమ్మెల్యే కేపీ. వివేకానంద గౌడ్ కి వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆర్జీకే సముదాయ లబ్దిదారుల అవసరాల నిమిత్తం కేటాయించిన స్థలాలను ప్రక్క డివిజన్ గాజులరామారం 125 కి సంబందించిన లెలీన్ నగర్ సంక్షేమసంఘం నాయకులు కబ్జాలకుపాల్పడుతూ అందినకాడికి దండుకుంటున్నారని అన్నారు.గతంలో గుడి పేరుతో ఆర్జీకే సముదాయానికి సంబందించిన సెప్టిక్ ట్యాంక్ ను ధ్వంసం చేసి కబ్జాలకు పాల్పడ్డారని తెలిపారు. ప్రస్తుతం ఆర్జీకే సముదాయంలోని చర్చి ప్రక్కన, బతుకమ్మ కుంట సమీపంలో, 54 వ బ్లాక్ ప్రక్కన గల ఆర్జీకే స్థలాలను కబ్జాలు చేస్తున్నారని అన్నారు. రాజకీయ పలుకుబడితో ఆర్జీకే స్థలాలను లెలిన్ నగర్ పేరుతో సూచిస్తూ ప్రభుత్వ నిధులను మంజూరు చేయించి ప్రహరీ గోడ నిర్మాణపనులు చేపడుతున్నారని అన్నారు.కాబట్టి ఇట్టి నిర్మాణ పనులను వెంటనే నిలిపివేసి ఆర్జీకే లబ్దిదారులకు న్యాయం చేయాలనీ,ప్రభుత్వ అభివృద్ది పనులను ఆర్జీకే పేరుతో నిధులు మంజూరుచేసి ఆర్జీకే సముదాయ ప్రజలకు చెందేవిదంగా అభివృద్ధి పనులు చేపట్టాలని వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు.అంతే కాకుండా రాజీవ్ గృహకల్ప సముదాయానికి సంబంధించిన ఎస్సీ,ఎస్టీ,బీసీ,



మైనారిటీ కుటుంబాలకు సంబంధించిన నిరుపేదలు రాజీవ్ గృహకల్ప స్థలం సర్వేనెంబర్ 348/1 లో వార్డ్ కార్యాలయం పక్కన, అంబేద్కర్ భవన స్థలం కేటాయింపు ముందు, మసీదు ఎదురుగా గల రోడ్డు ప్రక్కన నిరుపేదలు గత 13 సంవత్సరాలనుండి వారి జీవనోపాధి కోసం చిన్న చిన్న షాపులు ఏర్పాటు చేసుకొని చిరు వ్యాపారాలు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారన్నారు. ప్రస్తుతం వారి పొట్టమీద కొట్టే విధంగా షాపులను తొలగించి జిహెచ్ఎంసి ప్రభుత్వ నిధులతో ప్రహరీ గోడ నిర్మించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కాబట్టి ఈ పనులను వెంటనే నిలిపివేసి చిరు వ్యాపారులు యెధావిధిగా వ్యాపారాలు చేసుకొని వారి జీవనాన్ని కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని అట్టి స్థలాలను వారికే కేటాయించి వారికి న్యాయం చేయాలని వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు.

## మాలల ఆత్మగౌరవ సభ కరపత్రం విడుదల

**చేవెళ్ల అక్టోబర్ 24(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మండల కేంద్రంలోని దుద్దాగు,కమ్మెట గ్రామలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మాలల ఆత్మ గౌరవ సభ కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేష్, చేవెళ్ల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సున్నం ప్రవీణ్ సమతా సైనిక్ దళ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మాచనపల్లి రామస్వామి చేవెళ్ల మండల సభ ఇన్చార్జి విజయ్ కుమార్ ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం చేవెళ్ల మండల అధ్యక్షుడు మల్లెపల్లి శ్రీనివాస్ సమత సైనిక్ దళ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మాచన పల్లి రామచందర్ మాట్లాడుతూ... నాగర్ కర్నూల్ లో జరిగే సభ ను అక్టోబర్ 27 న మాల ఆత్మ గౌరవ మహాసభ విజయవంతం చేయలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ గూడెం నవీన్. గూడెం గోపాల్ డీలర్, బిఆర్ఎస్వి రాష్ట్ర సెక్రెటరీ కోనపురం శిషపాల్, గూడెం జైపాల్, కోనాపురం ప్రవీణ్, దుంపల నవీన్, గూడెం వినయ్ ఎండ్. నజీమ్ చిట్టంపల్లి పోచయ్య, మాజీ సర్పంచ్ రాజు అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బి శివ, గోపాల్, సంజీవ, ప్రసాద్,విష్ణు, వెంకటేష్, పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పాలనలో రైతుల బతుకు అస్తవ్యస్తం

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి**

**ఘట్కేసర్, అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి) :**

తెలంగాణ రాష్ట్ర జనాభాలో దాదాపు సగానికిపైగా వ్యవసాయంపై ఆధారపడిన రైతులు గత భారాస ప్రభుత్వ పాలనలో పద్ద కష్టాలను తమ రాజకీయ పెట్టుబడిగా మార్చుకొని రైతు రుణమాఫీ, ఎకరానికి 7500 పెట్టుబడి సహాయం వంటి వాటి విషయంలో పూర్తిగా విఫలమైన రేవంత్ సర్కార్ రైతుల కష్టాలే పెట్టుబడిగా పండించిన పంటలకు 500 బోనస్ ఇస్తామన్న హామీ విషయంలో 15 రోజుల కిందట మొదలైన కొనుగోలు సెంటర్లు రైతుల కష్టాలను రెట్టింపు చేశాయి తప్ప వారి కష్టార్జితానికి తగిన ప్రతిఫలం మాత్రం లభించడం లేదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఘట్కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ ఆర్థిక ముఖ చిత్రానికి జీవనాడి అయినటువంటి వ్యవసాయం పట్ల శీతకన్ను ప్రదర్శిస్తున్న కాంగ్రెస్ పార్టీ చేతకాని ప్రభుత్వం



తప్పుకోవాలని హెచ్చరించారు. ఈ మేరకు గురువారం ఘట్కేసర్ మండలంలోని ఎదులాబాద్, మాదారం గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల వద్ద రైతులతో మాట్లాడి వారు పడుతున్న కష్టాలను విని బిజెపి పార్టీ తరపున పంట కొనుగోళ్ల విషయంలో జరుగుతున్న అలసత్వంపై పెద్ద ఎత్తున ఉద్యమిస్తానని రైతులకు హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియం చేసుకోవాలి

**-దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు**
**-ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ**
**-ఏపీఎం యాదగిరి**

**రాయపోల్ అక్టోబర్ 24 ప్రజా జ్యోతి :**

రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని దౌల్తాబాద్ ఐకెపి ఎపిఎం యాదగిరి, ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ పేర్కొన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారు రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. కావున రైతులు దళారుల నమ్మి మోసపోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యంలో నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను పొందాలని సూచించారు. ఐకెపి కేంద్రాలను రైతులకు అవసరమైన కనీస వసతులను సమకూర్చుకోవాలని ఈ సందర్భంగా ఆయన సీఏలకు సూచించారు. అకాల వర్షాలు కురుస్తున్న కారణంగా రైతులు



అప్రమత్తంగా ఉండి ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ జహీర్, వివిధ సీసీలు బాల్ రాజు, నాగరాజు, వైకుంఠం, సునీత, లక్ష్మణ్, కనకరాజు, మహేష్, ఏ ఈ ఓ ల సంతోష్, బాపురాజ్, సునంద, శిరీష, వివిధ పార్టీల నాయకులు ఆది వేణుగోపాల్, భద్రయ్య, ఏసు, గణేష్, బందారు లాల్, పోతురాజు కిషన్, బోరింగ్ శ్రీనివాస్, ఆది మహేష్, స్వామి,కృష్ణ,రాజు, మల్లేశం, యాదగిరి, సత్యపాల్, నరసింహారెడ్డి, గణేష్,మల్లయ్య, ఈరయ్య, పంచాయతీ కార్యదర్శులు, వివోఏలు, తదితరులు పాల్గొన్నారు.

# జీవో 29 రాజ్యాంగస్ఫూర్తికి, రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు వ్యతిరేకం.

**-జీవో 29 ను ఉపసంహరించుకొవాలి.**
**-డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్**

**రాయపోల్ అక్టోబర్ 24 ప్రజా జ్యోతి**

పంతాలకు, పట్టింపులకు పోకుండా సీఎం రేవంత్ రెడ్డి జీవో 29ని ఉపసంహరించుకోవాలలని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ గజ్వేల్ లో ఏర్పాటు చేసిన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పి శంకర్ మాట్లాడుతూ కులం కారణంగా ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ లు సామాజికంగా,ఆర్థికంగా,రాజకీయంగా వెనకబడిన పెదలకు బాబా సాహెబ్ అంబేద్కర్ రిజర్వేషన్ తిసుకొస్తే ఈ స్ఫూర్థిని దెబ్బతిసేవిధంగా ప్రధానమంత్రి మోడి ఈడబ్ల్యూస్ పేరుతో తక్కువ జనాబా ఉన్న కులాలకు ఎక్కువ రిజర్వేషన్ వచ్చే విధంగా చేసి పెద వర్గాల పొట్టకొట్టి అగ్రకులాలకు రిజర్వేషన్ దొచిపెడితే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక అడుగు ముందుకేసి జీవో 29 తిసుకరావడం వల్ల గ్రూప్-1 పరీక్షల్లో 5,300 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు అనర్హులయ్యారు. 563 పోస్టులకు 1:50 చొప్పున అభ్యర్థులను ప్రకటించడం అన్యాయమన్నారు. ఈ మొత్తం పోస్టుల్లో 354 రిజర్వు పోస్టులు ఉంటే జీవో 29 వల్ల ఓపెన్ కేటగిరిలో క్వాలిఫై అయిన రిజర్వ్ అభ్యర్థులనూ రిజర్వ్ కేటగిరిలో



చేర్చడం అన్యాయమన్నారు. ఈ జీవో వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల అభ్యర్థులు 1:50 చొప్పున అర్హత సాధిస్తే.. ఓసీ వర్గాలు 1:65 శాతం మేర అర్హత సాధించారన్నారు. జీవో 29 రాజ్యాంగస్ఫూర్తికి, రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు వ్యతిరేకం కాబట్టి తక్షణమే జీవో 29 ఉపసంహరించుకోవాలని శంకర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర గజిటెడ్ అధికారుల సంఘం




**హైదరాబాద్ జిల్లా ప్రజా జ్యోతి :**

హైదరాబాద్ జిల్లా అధ్యక్షులుగా ఇటీవల ఎంపికైన యం.బి.కృష్ణ యాదవ్ ను హైదరాబాదు నగరంలోని కోటిలో గల హైదరాబాదు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ గజిటెట్ అధికారుల సంఘం కార్యాలయంలో తెలంగాణ గజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం ,రాష్ట్ర గౌరవాధ్యక్షులు గుండం మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలసిన ప్రతినిధుల బృందం శాలువా కప్పి ఘనంగా సన్మానించి,అభినందనలు తెలిపారు. ఈ సందర్భముగా తెలంగాణ గజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గుండం మోహన్ రెడ్డి మాట్లాడుతు హైదరాబాద్ గజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులుగా ఎంపికైన యం.బీ. కృష్ణ యాదవ్ ఉద్యోగుల సమస్యల సాధన పట్ల అవిశ్రాంత పోరాటం చేసిన యోధుడని, ఉద్యోగుల పక్షపాతి అయిన కృష్ణ యాదవ్, సమస్యల పరిష్కారం కోసం



నిరంతరం శ్రమిస్తున్నారని, ఆయన చూపిన చొరవ,చేసిన సేవలను కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలోనూ తనకంటూ ప్రత్యేక పాత్ర పోషించిన పోరాట యోధుదని , ఆయన ఉద్యమంలో చూపిన పోరాట పటిమను కొనియాడినారు. ఈ కార్యక్రమంలో బహద్దూరుపుర డివిజన్ జిల్లా ఉప విధ్యాధికారి పోమ్యా నాయక్,హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ గజిటెడ్ అధికారుల సంఘం,జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు,రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ లో పనిచేస్తున్న అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీమతి .పి.విజయ నిర్మల, ప్యారా మెడికల్ అధికారి దేవి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**- ఏపీఎం యాదగిరి**



**దౌల్తాబాద్ రాయపోల్ అక్టోబర్ 24 ప్రజా జ్యోతి :**

రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని దౌల్తాబాద్ ఐకెపి ఎపిఎం యాదగిరి పేర్కొన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. కావున రైతులు దళారుల నమ్మి మోసపోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యంలో నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను పొందాలని సూచించారు. ఐకెపి కేంద్రాలను రైతులకు అవసరమైన కనీస వసతులను సమకూర్చుకోవాలని ఈ సందర్భంగా ఆయన సీఏ లకు సూచించారు. అకాల వర్షాలు కురుస్తున్న కారణంగా రైతులు అప్రమత్తంగా ఉండి ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ సీసీలు, పంచాయతీ కార్యదర్శులు, సిఏలు మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డేపల్లి పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన రాయపోల్ ఎంపిఓ శ్రీనివాస్



**రాయపోల్ అక్టోబర్ 24 ప్రజా జ్యోతి**

రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీఓ శ్రీనివాస్ అన్నారు. గురువారం రాయపోలు మండలం వడ్డేపల్లి ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి వంట కార్మికులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిబంధనల ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని ఎంపీ ఓ శ్రీనివాస్ అన్నారు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి యాదగిరి సిఆర్పి యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# నేడు వికారాబాద్ లో సైకిల్ ర్యాలీ

**– పోలీసు శిక్షణ కేంద్రంలో రక్తదాన శిబిరం**

**– ఎస్పీ కే.నారాయణరెడ్డి**

**వికారాబాద్ ప్రతినిధి అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):**



పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లా పోలీస్ వారి ఆధ్వర్యంలో లో శుక్రవారం ఉదయం 6:30 నుండి 8.00 గంటల వరకు వికారాబాద్ పట్టణం లోని వికారాబాద్ జిల్లా ఫారెస్ట్ ఆఫీస్ దగ్గర నుండి హరిత రిసార్ట్స్ వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్ పీ కే. నారాయణరెడ్డి తెలిపారు. అదేవిధంగా ర్యాలీతోపాటు 3 కిలోమీటర్ల రన్నింగ్ కార్యక్రమం, ఉదయం 10.30 గంటల నుండి 2.00 గంటల వరకు జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో రక్తదాన శిబిరం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. యువకులు, విద్యార్థులు, జిల్లా ప్రజలు ఇట్టి కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలనీ జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

# బ్యాగరి బాలమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన పిఎసిఎస్ చైర్మన్

**–చింతల వెంకటరామిరెడ్డి**



**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 24 :**

శివ్వంపేట మండలం కొంతన్ పల్లి గ్రామానికి చెందిన బ్యాగరి బాలమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న శివంపేట మండల పి ఎ సి ఎస్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం తెలిపి తన సొంత నిధుల నుండి వారి కుటుంబానికి 6000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు,వారి వెంట జంగరాయి వెంకటేష్,కుల వెంకటేష్,బ్యాగరి నాగరాజ్,గ్రామస్తులు ఉన్నారు.

# బిఆర్ఎస్,కాంగ్రెస్ శ్రేణుల మధ్య ప్రోటోకాల్ వివాదం

**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 24 :**



నర్సాపూర్ నియోజకవర్గంలో మరోసారి కాంగ్రెస్, బిఆర్ఎస్ శ్రేణుల మధ్య ప్రోటోకాల్ రగడ, శివ్వంపేట మండలం పెద్ద గొట్టిముక్కల గ్రామంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడంతో,ఆగ్రహించిన బిఆర్ఎస్ శ్రేణులు శివ్వంపేట మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయం వద్ద హడావిడిగా వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు దాంతో ఇరు వర్గాల మధ్య కొద్దిసేపు ప్రోటోకాల్ రగడ జరిగింది,ఎమ్మెల్యే రాకుండానే ఎలా ప్రారంభిస్తారు అంటూ బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులతో వాగ్వాదానికి దిగారు,ఎస్సై మహిపాల్ రెడ్డి పోలీస్ సిబ్బందితో ఇరువర్గాలకు సర్ది చెప్పడం జరిగింది,

# అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూములు.

**– అధికారుల అండ దండలతో చేతులు మారుతున్న సర్కార్ భూమి.**

**– CPM నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కదారి నాగరాజు.**

**కౌడిపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్ 24 :**



మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తిమ్మాపూర్ గ్రామ శివారులోని సర్వే నంబర్ 70లో 124 ఎకరాల 6 గుంటల ప్రభుత్వ భూమిలో కొంతమంది రియాలిస్టేట్ వ్యాపారాలు 16 ఎకరాలను పట్టా గా మార్చుకొని హైదరాబాద్ కు చెందిన వారికీ అమ్ముకుంటున్నారని సిపిఎం నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కదారి నాగరాజు అన్నారు. గురువారం విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వం 70 సర్వే నంబర్ పూర్తిగా ప్రభుత్వ భూమి, కానీ అందులో 16 ఎకరాలు ధరణి వచ్చిన తర్వాత ఎలా పట్టా గా మారిందని ప్రశ్నించారు. ప్రభుత్వ భూములు కాపాడాల్సిన ఉన్నత అధికారులు లంచలకు పాల్పడుతు ప్రభుత్వ భూమని రియాలిస్టేట్ వ్యాపారులకు కట్టబెటడం సిగ్గుచేటన్నారు. గతంలో ఇదే సర్వే నంబర్ లో ప్రభుత్వం సుమారుగా 40 మందికి సర్టిఫికెట్లు ఇచ్చినా నేటికీ 6,7మంది రైతులకు పొజిషన్ చూపలేదాన్నారు. ఈ 16 ఎకరాలు హైదరాబాద్ కు చెందిన బడా బాబులు చేతులు మారుస్తూ ప్రభుత్వ ఆస్తికి గండీ కొడుతున్నారని మండిపడరు. ఇంతజరుగుతున్న జిల్లా ఉన్నతధికారులు స్పందించకపోవడం సరైనదికదాని గుర్తుచేశారు. జిల్లాలో ధరణి వచ్చిన తర్వాత అనేక భూములు మిస్ ఐయాయని రైతులు మొర పెట్టుకున్న సరిచేయలేని అధికారులు వారికీ లాభాలు ఇస్తున్న రియాలిస్టేట్ వ్యాపారులకు మాత్రం ధరణిలో లేనిదీ ఉన్నట్లుగా తయారు చేసి ఇస్తారా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విచారణ జరిపి ప్రభుత్వ భూమిని కాపాడాలని సిపిఎం డిమాండ్ చేస్తుందాన్నారు. లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో నిరుపేదలతో 70 సర్వే నంబర్ లో జెండాలు పాతూతామనీ హెచ్చరించారు.

# ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభం తొలగించాలి



**–శామీర్ పేట్ సబ్ డివిజన్ విద్యుత్ శాఖ ఏడిఈ అశోక్ రావు కి వినతిపత్రం అందజేసిన బాబా గూడ గ్రామస్తులు**

**శామీర్ పేట్, అక్టోబర్ 24,(ప్రజాజ్యోతి)**



తుంకుంట మునిసిపాలిటీ పరిధిలోని శామీర్ పేట – బాబాగూడ రోడ్డు మార్గంలో ని కొండయ్య బావి మూలమలుపు (మజీద్), వద్ద విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్థంభం ను తొలగించాలని బాబాగూడ గ్రామస్తులు శామీర్ పేట్ సబ్ డివిజన్ విద్యుత్ శాఖ ఏడిఈ అశోక్ రావు కు గురువారం వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారుఆట్లాడుతూ. గతంలో ఈ మూలమలుపు వద్ద విద్యుత్ స్తంభాన్ని ఢీకొని వాహనదారులు ఐదు మంది మృతి చెందారని గ్రామస్తులు తెలిపారు. మాజీ ఉప సర్పంచ్ నర్సింహారెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు సింగిరెడ్డి వెంకటరెడ్డిలు మాట్లాడుతూ శామీర్పేట నుంచి బాబాగూడ రోడ్డు మార్గంలో ఉన్న మూలమలుపు (మజీద్) వద్ద విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా ఉందని, వాహనదారులు ఈ స్తంభానికి ఢీకొని మృత్యువాత పడుతున్నారని తెలిపారు. ఇట్టి విషయమై అధికారులకు గతంలో విన్నవించిన ఇప్పటివరకు స్తంభాన్ని తొలగించలేదని, విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రమాదాలు జరిగి మృత్యువాత పడుతున్న స్తంభాన్ని తొలగించుటలో విద్యుత్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రమాదాల నివారణకు రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలని పలుమార్లు ఫిర్యాదులు చేసిన అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామస్తులు ఏడి కార్యాలయానికి విచ్చేసి వినతి పత్రం సమర్పించారు. ఇప్పటికైనా విద్యుత్ ఉన్నతాధికారులు దృష్టి సారించి మూలమలుపులో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాల్ రెడ్డి, బలవంత రెడ్డి, స్వామి, అంజిరెడ్డి, సురేందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, సంతోష్ రెడ్డి, దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేస్తే కార్పొరేటర్ భర్త బెదిరింపులు

**మేడిపల్లి(ప్రజా జ్యోతి) :**



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పదవ డివిజన్ లోని అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేస్తే స్థానిక కార్పొరేటర్ భర్త వీరమల్ల సత్యనారాయణ బెదిరింపులకు పాల్పడుతున్నాడని డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కవిడ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని మల్లికార్జున్ నగర్ లో ద్వాక్రా బిల్డింగ్ స్థలాన్ని ఆక్రమించి ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణం చేపడుతున్నారు.అదేవిధంగా హైటెన్షన్ వైర్ల క్రింద కార్పొరేటర్ భర్త సత్యనారాయణ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నాడని వాటిపై మున్సిపల్ ఆఫీసులో మేయర్,కమిషనర్ కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తే ప్రత్యక్షంగా పరోక్షంగా బెదిరించడమే కాకుండా లేనిపోని కారణాలు చూపెడుతూ పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని వాపోరు.అన్యక్రాంతం అవుతున్న స్థలాన్ని రక్షించడం కోసం ప్రయత్నిస్తుంటే ప్రజాప్రతినిధి భర్త అయి ఉండి కబ్జాలకు పాల్పడడం తగునా అని ప్రశ్నించారు.వీటిపై మున్సిపల్ అధికారులు పాలకవర్గం స్పందించి ఆ నిర్మాణాలని ఆపి కబ్జా చెరనుండి కాపాడలని కోరారు.

# ఎస్ఎఫ్ఏ ఛాంపియన్‌షిప్స్-24లో సహసెరా, సాహిల్ కు స్వర్ణాలు

**ముషీరాబాద్, అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి) :**

ఎస్ఎఫ్ఏ ఛాంపియన్‌షిప్స్-24 టోర్నమెంట్ క్యారమ్స్ లో బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు చెందిన సహసెరా రెడ్డి అండర్-14 బాలికల విభాగంలో స్వర్ణం సాధించింది. గచ్చిబౌలి స్టేడియంలో గురువారం జరిగిన ఫైనల్లో సీఆర్పీఎఫ్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన సాహిల్ పట్నాని అండర్-18 బాలుర ఛాంపియన్‌గా నిలిచాడు. వాలీబాల్ లో విజ్ఞాన్స్ బో ట్రీ స్కూల్ జోరు కొనసాగించింది. అండర్-12 బాలుర ఫైనల్‌లో ట్రోఫీ సాధించింది. స్విమ్మింగ్ లో జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన శివాని కర్రా అండర్-14 బాలికల 100 మీటర్ల బటర్‌ఫ్లై స్ట్రోక్‌లో స్వర్ణం సాధించగా, అండర్-18 బాలుర 100 మీటర్ల ఫ్రీస్టైల్‌లో సేజ్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు చెందిన జోర్డాన్ డొమినిక్ ఫ్రాంక్లిన్ విజయం సాధించింది. హ్యాండ్ బాల్ సెమీఫైనల్ దశకు చేరుకుంది. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో షూటింగ్ ప్రారంభం కాగా, బాలికల కబడ్డీ పోటీలు కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో మొదలయ్యాయి.



మరో ఐదు రోజుల పోటీలు మిగిలి ఉండగా విజ్ఞాన్స్ బో ట్రీ స్కూల్ తన ఆధిక్యాన్ని కొనసాగిస్తోంది.

# అచ్చంపేట పట్టణ అభివృద్ధే ఏకైక లక్ష్యం





**- ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

**-మున్సిపాలిటీలో నూతన ట్రాక్టర్ల ప్రారంభోత్సవం**

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :**

అచ్చంపేట పట్టణ అభివృద్ధి ఏకైక లక్ష్యంగా ముందుకు వెళ్తామని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పేర్కొన్నారు. గురువారం అచ్చంపేట మున్సిపాలిటీ ప్రాంగణంలో ముఖ్య అతిథిగా హాజరై ,నూతన ట్రాక్టర్ల వాహనాలకు కౌన్సిల్ సభ్యులతో కలిసి వాహనాల పూజ గావించారు. అనంతరం ఎమ్మెల్యే నూతన ట్రాక్టర్ నడిపి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేట పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచే విధంగా మున్సిపాల్టీ కి నూతన వాహనాలు ఏర్పాటు చేసి కౌన్సిల్ సభ్యులతో నేడు ప్రారంభించుకోవడం జరిగిందని ఆయన వ్యాఖ్యానించారు. అదేవిధంగా అచ్చంపేట పట్టణానికి అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే తమ ఏకైక లక్ష్యం అని ఎమ్మెల్యే వంశీకృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాగర్ కర్నూల్ గ్రంధాలయ చైర్మన్ లాయర్ రాజేందర్, చైర్మన్ గార్ల పాటి శ్రీనివాసులు, నాయకులు అంతటి మల్లేష్ కౌన్సిలర్లు తగరం శీను, రమేష్, ఆకుల వెంకటేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అకస్మాత్తుగా హాస్టల్ ను తనిఖీ చేసిన కలెక్టర్ బి. యం.సంతోష్





**-నాణ్యమైన విద్య బోధన అందించాలి**

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 24:**

అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం బీచుపల్లి లో ఉన్నటువంటి టీ.జీ. రెసిడెన్షియల్ స్కూలు మరియు కాలేజ్ ను గురువారం రోజున అకస్మాత్తుగా తనిఖీ చేసిన గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తనిఖీ చేసిన అనంతరం ప్రిన్సిపాల్ తో కలెక్టర్ మాట్లాడుతూ,విద్యార్థులకు మంచి మార్కులు సాధించే విధంగా నాణ్యమైన విద్య బోధన అందించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఆదేశించారు.తరగతి గదులను,హాస్టల్,మెస్ తదితర ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖిగా ముచ్చటించి,సబ్జెక్టుల వారిగా వారి విద్యాసామర్థ్యాన్ని పరిశీలించారు.కలెక్టర్ ఉపాధ్యాయులతో మాట్లాడుతూ,ఈ సంవత్సరం మంచి మార్కులు సాధించడంతో పాటు ఉత్తమ ఫలితాలు వచ్చే విధంగా ఉపాధ్యాయులు చొరవ చూపాలని అన్నారు.విద్యార్థులకు పాఠాలు స్పష్టంగా, అర్థమయ్యే విధంగా బోధించినప్పుడే వారు సులభంగా అర్థం చేసుకుని మంచి ఫలితాలుసాధించగలుగుతారని అన్నారు.ప్రతి విద్యార్థి యూనిఫామ్ లో ఉండాలని,విద్యార్థులకు ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహిస్తూ వారి విద్యాసామర్థ్యాన్ని పరిశీలిస్తూ ఉండాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక వసతులు కల్పించాలనిసూచించారువిద్యార్థులు ఆరోగ్యంగా ఉండటానికి సరైన ఆహారం చాలా అవసరమని,అందుకు మెనూ ప్రకారం ప్రతిరోజు పౌష్టిక ఆహారం అందించాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,పాఠశాలలో విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తూ, పాఠశాల ఫలితాలు మెరుగుపరచడానికి ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్ అందరూ కలిసి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాస్. ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సంఘాల ఆధ్వర్యంలో ప్రశాంతంగా బంద్



**కల్హే ర్ 24 అక్టోబర్ ప్రజా జ్యోతి :**

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లో గురువారం రోజు సికింద్రాబాద్ లోని ముత్యాలమ్మ గుడి లో జరిగిన సంఘటనల హిందూ సోదరుల వాళ్ళను దెబ్బతీసిందని అలాంటి చర్యలను పాల్పడిన కఠినాతి కఠినమైన శిక్ష రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ వహించి శిక్ష వేయాలని మరొకసారి ఇలాంటి సంఘటనలు జరగకూడదని పిలుపు ఇస్తూ హిందూ దేవాలయాలపై దాడులు చేయడం పరిపాటిక మారిందని. కల్హేర్ మండల కేంద్రంలో బంద్ నిర్వహించారు పాటించారు. హిందూ సంఘాల ఆధ్వర్యంలో కల్హే ర్ లోని రామ మందిర్ నుంచి ర్యాలీ చేపట్టారు. గ్రామపంచాయతీ వద్ద ధర్నా చేశారు. అన్ని వాణిజ్య కేంద్రాలు సంఘీభావంగా తమ తమ దుకాణులను మూసి వేయడం జరిగింది . బంద్ మరియు ర్యాలీలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించడం లో కల్హేర్ ఎస్సై వెంకటేశం మరియు సిబ్బంది ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించడం జరిగింది. గ్రామస్తులు పెరుమాళ బాలయ్య, ముద్యాలపు వీర్ శెట్టి, కరణం సంగమేశ్వర్ రావు, గంట విట్టల్, గుమ్మడి రఘువీర్, గంగారెడ్డి, కుమ్మరి సాయిలు, నాగరాజు పలు సంఘాలకు చెందిన కార్యకర్తలు హిందూ బంధు సోదరులు పాల్గొన్నారు.

# మార్చాల గ్రామంలో ఘనంగా గ్యార్వీ పండుగ వేడుకలు

**కల్వకుర్తి, అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):**



అన్ని దానాలలో కెల్ల గొప్ప దానం అన్నదానమని దానం మాజీ సర్పంచ్ దేశం అల్వాల్ రెడ్డి మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి, మాజీ సర్పంచులు దేశం వెంకట్ రెడ్డి,వట్టేపు కృష్ణయ్య, నిజాముద్దీన్, లు పేర్కొన్నారు. గ్యార్వీ పండుగ పురస్కరించుకొని గురువారం మార్చాల గ్రామంలో మజీద్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్యార్వీ మాసంలో ముస్లిం సోదరులు కుల మతాలకతీతంగా పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. మహబూబ్ సుభాని దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షులు కాజా మైనుద్దీన్, మాజీ వార్డు సభ్యులు సుధాకర్ రెడ్డి, గౌసుద్దీన్, దున్న భాస్కర్, భాస్కర్ రెడ్డి, నామని రామకృష్ణ, పాపయ్య, రామచంద్రయ్య గౌడ్, ఒర్ప రాములు, దస్తగిరి, మైనార్టీ సభ్యులు తాజుద్దీన్, నిజాం సర్కార్, జాంగిర్, ఖాదర్, అఫ్జల్, జహంగీర్, జమాల్, గ్రామప్రజలు మైనార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అక్టోబర్ 26న వనపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చిన్న పిల్లల గుండె వ్యాధుల ఉచిత వైద్య శిబిరం

**– అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్**

**వనపర్తి, అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి) :**



గుండె సమస్యలు ఉన్న చిన్న పిల్లల కోసం అక్టోబర్ 26న జిల్లా కేంద్రంలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ నేడొక ప్రకటనలో తెలిపారు. ఎన్.ఎం.డి.సీ లిమిటెడ్ వారి సౌజన్యంతో హృదయ ఫౌండేషన్, హైదారాబాద్ వారి ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు జిల్లా కేంద్రంలోని టీచర్స్ కాలనీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. వైద్య శిబిరంలో పిడియాట్రిక్ కార్డియాలజీ స్పెషలిస్ట్ లు అందుబాటులో ఉంటారని, 2డి ఎకో సేవలు సైతం పొందవచ్చని తెలిపారు. శిబిరానికి వచ్చే వారు పాత రిపోర్టులతో పాటు, తెల్ల రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ కార్డు విధిగా తెచ్చుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 9154289381 నెంబర్ ను సంప్రదించవచ్చని సూచించారు.

## 2030 లోగా కుష్టు వ్యాధిని నియంత్రించెందుకు కృషి చేయాలి

**-జిల్లా ఉప వైద్యాధికారి వెంకట్ దాస్**



**నాగర్ కర్నూల్ ప్రజాజ్యోతి అక్టోబర్ 24:**

2030 లోగా కుష్టు వ్యాధిని పూర్తిస్థాయిలో నియంత్రించెందుకు కృషి చేయాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్. వెంకట్ దాస్ అన్నారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ భవనంలో లేప్రా ఇండియా,వైద్య శాఖ సంయుక్తంగా నిర్వహించిన శిక్షణ శిబిరంలో ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధి గ్రాస్తులను తొలిదశ లోనే గుర్తించి వారికి పూర్తి స్థాయిలో వైద్యం అందించి అంగవైకల్యం బారిన పడకుండా కృషి చేయాలన్నారు.కుష్టు వ్యాధి లక్షణాలను శరీరంపై స్పర్శ లేని మచ్చలు కనిపిస్తే ప్రజలు ఎవరికి వారే స్వచ్ఛందంగా వైద్య సిబ్బందిని సంప్రదించే విధంగా సిబ్బంది అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.ముఖ్యంగా పాఠశాల కళాశాల విద్యార్థులకు స్వయం సహాయక బృందాలు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జిల్లా టీకాల ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ కే. రవికుమార్ మాట్లాడుతూ కుష్టువ్యాధి గాలి ద్వారా సోకే అంటూ వ్యాధి అని పాపం చేయడం ద్వారా శాపం వల్ల రాదని ప్రజలను చైతన్య పరిచారన్నారు. కుష్టు వ్యాధిని తొలి దశలోనే గుర్తిస్తే కేవలం 6 నెలలు మాత్రమే మందులు వాడితే వ్యాధి పూర్తిగా నయమవుతుందని ఈ విధంగా 2030 సంవత్సరం వరకు కుష్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలించడంలో ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు ఈ కార్యక్రమంలో ప్రతినిధులు నరసింహస్వామి,కామేశ్వరరావు, డిప్యూటీ పారామెడికల్ అధికారి సుకుమార్ రెడ్డి, ఆకుతోట మధుమోహన్,వెంకటయ్య,ఆజాద్ జిల్లాలోని వివిధ ప్రాంతాల ఆరోగ్య కేంద్రాల పర్యవేక్షణ సిబ్బంది,డాటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# సీఎం హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్



**-మద్దూరు మండల కేంద్రంలో ఈ నెల 26 న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన**

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి అక్టోబర్24:**





నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలో ఈ నెల 26 న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో మద్దూరు మండలం నిడ్జింత వెళ్ళే మార్గంలో ఏర్పాటు చేస్తున్న సీఎం హెలిప్యాడ్ స్థలాన్ని గురువారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. హెలిప్యాడ్ ఏర్పాటుకు ఆర్ అండ్ బి, పోలీసు, రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని ఆమె అధికారులను అడిగి తెలుసుకున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో కల్పించాల్సిన భద్రతా ఏర్పాట్ల గురించి ఆడిగారు. వాహనాల పార్కింగ్, రూట్ మ్యాప్,రోడ్ క్లియరెన్స్, ఫైర్, అంబులెన్స్ తదితర ఏర్పాట్ల పై అధికారులకు కలెక్టర్ సలహాలు, సూచనలు ఇచ్చారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో హెలిప్యాడ్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. అయితే మద్దూరు మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సతీష్ ఇటీవలే మరణించగా,బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు ఈ నెల 26న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మద్దూరు మండల కేంద్రానికి వస్తున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి

**–సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ**

**కల్వకుర్తి, అక్టోబర్ 24 ( ప్రజా జ్యోతి) :**



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలైన 6 గ్యారంటీలను అమలు చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాన్ వెస్లీ అన్నారు. గురువారం సిపిఎం పార్టీ కల్వకుర్తి,ఊరుకొండ, వెల్దండ మండలాల మహాసభ సమావేశాన్ని కల్వకుర్తి పట్టణం విద్యానగర్ కాలనీలోని యుటిఎఫ్ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభ సందర్భంగా విద్యానగర్లోని సిపిఎం పార్టీ కార్యాలయం వద్ద సీనియర్ నాయకులు చిలుక బాల్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం జరిగిన సభలో ముఖ్య వక్తగా సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాన్ వెస్లీ హాజరై ప్రసంగిస్తూ సిపిఎం పార్టీ గ్రామస్థాయి నుండి ఆల్ ఇండియా కమిటీ వరకు మూడు సంవత్సరాలకు ఒకసారి జరిగే మహాసభల ద్వారా పార్టీ నిర్మాణం పటిష్ట పరచుకొని ప్రజా సమస్యలపై రాబోయే రోజుల్లో బలమైన ఉద్యమాలు నిర్మించడానికి కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం గడుస్తున్నదని ఎన్నికల మేనిఫెస్టోలోని వాగ్దానాలు, ముఖ్యంగా 6 గ్యారంటీలు అమలు చేసి ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్నినిజం చేయాలని తెలిపారు. రైతు రుణమాఫీ రెండు లక్షల వరకు అందరికీ మాఫీ కాలేదని వివిధ కారణాలతో పెండింగ్లో ఉన్నాయని అదేవిధంగా రైతు భరోసా ద్వారా ఎకరాకు 15000 ఇస్తామన్నటువంటి వాగ్దానం రెండు పంటల కాలం గడుస్తున్న ఈనాటికీ అది ఆచరణ లో అమలు కాలేదన్నారు. వివిధ పట్టణాల్లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అసంపూర్తిగా ఉన్నాయని మిగిలిన పెండింగ్ పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు .ఆంజనేయులు జిల్లా కమిటీ సభ్యులు ఏపీ. మల్లయ్య, పరశురాములు ,చిలుక బాల్రెడ్డి బి. బాలస్వామి మరియు పార్టీ నాయకులు ప్రజాసంఘాల నాయకులు సిఐటియు నాయకులు బి. శ్రీనివాసులు జి. గున్నమ్మ రామకృష్ణ తాంద్ర శ్రీను, లకుపత నాయక్, పరమేష్, సాయిలు, వరప్రసాద్, తిరుపతయ్య, ఎల్. బక్కయ్య, ప్రకాష్ ,పద్మ ,భాగ్యలక్ష్మి, రఫీకా సుల్తానా, తదితరులు పాల్గొన్నారు.

# టీజీఓ జిల్లా ఉపాధ్యక్షురాలిగా జయమ్మ ఏకగ్రీవ ఎన్నిక

**కల్వకుర్తి, అక్టోబర్ 24( ప్రజా జ్యోతి):**



తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ నాగర్ కర్నూల్ జిల్లా కార్యవర్గం ఎన్నికలు గురువారం జిల్లా కేంద్రంలోని టీజీఓ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరు శ్రీనివాసరావు,ప్రధానకార్యదర్శి సత్యనారాయణ,ల సమక్షంలో నిర్వహించారు.ఎన్నికల్లో జిల్లా ఉపాధ్యక్షురాలిగా కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ జయమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా టీజీఓ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరు శ్రీనివాసరావు,ప్రధానకార్యదర్శి సత్యనారాయణ,ల చేతుల మీదుగా ఉపాధ్యక్షురాలిగా ఎన్నిక పత్రాన్ని అందుకున్నట్లు జయమ్మ ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ తనపై నమ్మకంతో అప్పగించిన పదవి బాధ్యతలను సక్రమంగా నెరవేరుస్తూ టీజీఓ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు.జిల్లా ఉపాధ్యక్షురాలి తన ఎన్నికకు సహకరించిన జిల్లా టీజీఓ యూనియన్ సభ్యులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కల్వకుర్తి పట్టణానికి చెందిన జయమ్మ టీజీఓ జిల్లా ఉపాధ్యక్షురాలిగా ఎన్నిక కావడం పట్ల పలువురు టీఎన్జీఓస్,టిజిఓస్ ఉద్యోగ సంఘాల నాయకులు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.

# సన్న రకం వరి ధాన్యాన్ని గుర్తించడంలో తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలి







**- సన్న రకం వరి ధాన్యం గుర్తించడం పై అవగాహన కార్యక్రమం**

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి, అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):**

సన్న రకం వరి ధాన్యాన్ని గుర్తించడంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. గురువారం నాగవరంలోని రైతువేదికలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో పీపీసీ నిర్వాహకులకు సన్న రకం వరి ధాన్యం గుర్తించడం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సన్న రకం వరి ధాన్యాన్ని గుర్తించడంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ సారి ప్రభుత్వం సన్నాలకు రూ. 500 బోనస్ కల్పిస్తున్న నేపథ్యంలో ధాన్యాన్ని గుర్తించడంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ డిజిటల్ గ్రేయిన్ కాలిబర్ మీటర్ ను తీసుకొని ధాన్యాన్ని గుర్తించడం నేర్చుకోవాలని చెప్పారు. ఏదేనా సెంటర్ నుంచి తప్పుగా ధాన్యాన్ని లోడ్ చేసినట్లు తెలీతే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అసలైన సన్నాలు వేసిన రైతులు నష్టపోకుండా జాగ్రత్తగా వ్యవహారించాలన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే ఏఈఓ లను సంప్రదించలన్నారు. వర్ష సమాచారంపై అప్రమత్తంగా ఉండి ధాన్యం తడవకుండా ఏర్పాట్లు చేయాలని పీపీసీ ఇంచార్జ్ లకు కలెక్టర్ ఆదేశించారు.

### రేషన్ దుకాణం ఆకస్మిక తనిఖీ

జిల్లా కేంద్రంలోని కేడిఆర్ నగర్ లో ఉన్న 16వ నంబర్ రేషన్ దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రేషన్ దుకాణం లో సరుకులకు సంబందించిన రిజిస్టర్లు, బయోమెట్రిక్ సమయానికి లేకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

### ఈవీఎం గోదాం సాధారణ తనిఖీ

ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఉన్న ఈవీఎం గోదాంలో కలెక్టర్ సాధారణ తనిఖీ చేశారు. ప్రతీనెల చేసే తనిఖీల్లో భాగంగా ఆయన రెవెన్యూ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ డిఎం ఇర్ఫాన్, డిసీఓ ప్రసాద రావు, డిసీఎస్ఓ కాశీ విశ్వనాధ్, డిఆర్డిఓ పీడీ ఉమాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, ఆర్డివో పద్మావతి, తహసీల్దార్ రమేష్ రెడ్డి, ఏఈఓ లు, వ్యవసాయ శాఖ సిబ్బంది, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లు, ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఉన్నత శిఖరాలకు ఎదగాలి





**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**వనపర్తి, అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):**

విద్యార్థులు తమ లక్ష్య సాధనకు విద్యార్థి దశ నుండే గొప్ప వ్యక్తులకు సంబంధించిన మంచి బుక్స్ చదవడం అలవర్చుకోవాలని, అలాగే మంచి స్నేహితులను కూడ ఎంపిక చేసుకోవడం అవసరం అని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ విద్యార్థులకు సూచించారు. గురువారం వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ విన్నపం మేరకు పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించి విద్యార్థులతో జిల్లా ఎస్పీ ఇంటరాక్ట్ సెక్షన్ నిర్వహించి విద్యార్థులకు ఉన్న సందేహాలను తీర్చడం తో పాటు లక్ష్యాన్ని ఎలా చేరాలో పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. విద్యార్థులు జీవితం లో ఉన్నత విజయాలను అందుకోవడానికి గొప్ప గొప్ప విజయాలు సాదించిన వారి చరిత్రలను, వారికి సంబంధించిన బుక్స్ ను చదవడం అలవర్చుకోవాలని మరియు విద్యార్థిగా ఎదిగే క్రమంలో తోటి స్నేహితులను మంచి వారిని ఎంపిక చేసుకోవాలని అన్నారు. సబ్జెక్టులలో వచ్చే తక్కువ మార్కులను చూసి నిరాశ చెందవద్దని, నిరాశ చెందడం వల్ల సమయం వృధా అవడంతో పాటు మానసికంగా బాధను కలగజేస్తుందని అన్నారు. ఎలాంటి ఒడిదుడుకులు ఎదురైనా ఎల్లప్పుడూ సంతోషంగా ఉండటం నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. పై తరగతుల విద్యార్థులు ఇప్పటి నుండే లక్ష్యాన్ని ఎన్నుకొని ఆ దిశగా కష్టపడాలని అన్నారు. ప్రతి విద్యార్థి ఒక డ్రీమ్ ను ఎంపిక చేసుకొని అందుకు ఏమీ చేయాలో, ఎలా చేస్తే చేరుకోగలమో ఆలోచించాలని అన్నారు. అందుకు క్రమ శిక్షణ కూడ అవసరం అని క్రమ శిక్షణ అనేది జీవితం లో రొటీన్ బాగం కావాలని అన్నారు. ఎన్నో ఫెయిల్యూర్ తరువాత సక్సెస్ వస్తుందని కావున లక్ష్యాన్ని చేరే క్రమంలో ఎన్నీ ఓటములు చెందిన ప్రయత్నం చేయడం అపవద్దని అన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యల పై ఫైట్ చేస్తూ ముందుకెళ్లాలని, విద్యార్థులు రోజు ఫిజికల్ యాక్టివిటీస్ చేయలని తద్వారా ఫిజికల్ గా స్ట్రాంగ్ అవుతారని అందుకు రోజు గేమ్స్ అడటం, రన్నింగ్ చేయడం అలవర్చుకోవాలని సూచించారు. మీ తల్లదండ్రులు మీ మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయొద్దని, మీరూ ఏమి కావాలని అనుకుంటున్నారో వారికి తెలియజేసి నచ్చజెప్పాలన్నారు. ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ పెట్టుకోక పోవడం వంటి చిన్న చిన్న తప్పిదాల వాళ్ల ప్రతి సంవత్సరం ఎంతోమంది మరణిస్తున్నారనీ రోడ్ సేఫ్టీ నియమాలు పాటించడం ఎంత అవసరమో విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థులు చదువులో, జీవిత లక్ష్యాలను చేరే క్రమంలో ఉన్న సందేహాలను ఎస్పీని అడిగి నివృత్తి చేసుకున్నారు. అలాగే ఎస్పీ విద్యార్థి దశ లో ఎదురయ్యే సమస్యలను ఎలా అధికమించారో విద్యార్థులకు తెలియజేశారు. పోలీస్ శాఖ వనపర్తి ప్రజలకు ఏలాంటి సేవలు చేయలని అనుకుంటున్నారన్న విద్యార్థి ప్రశ్నకు ప్రజలు తాము సురక్షితంగా ఉన్నామనుకునే విధంగా పోలీస్ శాఖ పని చేస్తుందని ఎస్పీ తెలిపారు.

# ధర్నాలో పాల్గొన్న ఏబీవీపీ నాయకులు

**-ఫీజు రీయింబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలి**

**-ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా**








**ప్రజా జ్యోతి అక్టోబర్ 24 జడ్చర్ల :**

విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ నాయకులు విద్యార్థులు కదం తొక్కారు. గురువారం జడ్చర్ల పట్టణంలోని నేతాజీ చౌరస్తాలో పెద్దఎత్తున ఆందోళన నిర్వహించారు అనంతరం రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు దీంతో నాగర్ కర్నూల్ హైదరాబాద్ వెళ్లే ప్రధాన రహదారి పై ట్రాఫిక్ జామైంది దీంతో పోలీసు రంగ ప్రవేశం చేసి ఏబీవీపీ నాయకులను విద్యార్థులను ధర్నా నిర్వహింప చేయడానికి నాన్న అవస్థలు పడ్డారు. పెండింగ్‌లో ఉన్న రూ.5వేల కోట్ల రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేసే వరకూ కదిలేది లేదని హెచ్చరించారు. ఈ సందర్భంగా మహబూబ్ నాగర్ జిల్లా ఏబీవీపీ కన్వీనర్ సతీష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్న విద్యారంగ సమస్యలు పరిష్కరించడం లేదని విద్యా రంగ సమస్యల పట్ల పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని గత మూడు సంవత్సరాల నుంచి విద్యార్థులకు స్కాలర్ షిప్ అందక ఇబ్బంది పడుతున్నారని ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు వసతి గృహాల విద్యార్థులకు కాస్మోటిక్ మెస్ చార్జీలను వెంటనే చెల్లించి మెరుగైన వసతులు కల్పించాలని రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న వసతి గృహాల నిర్మాణాలు చేపట్టి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని విద్యార్థులకు ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. చివరకు పోలీసుల జోక్యంతో ఏబీవీపీ నాయకులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఏబీవీపీ నాయకులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.